ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 1కి	4–00
100 అం॥ 12 నెలలు	,,	3–00
కంపెనీలు బెండరుకోర్టు నోటీసులు	,,	6–00
కంపేనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4–00

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

సంపుటి : 3 సంచిక 86 ★ సికిందరాబాద్ 28-12-1962 శుక్రవారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

సుస్థిర స్నేహ సుహృద్భావ సాధనకు చతుసూత్రకార్యక్రమం

తనతో సహకరించవలసిందిగా పాకిస్తాన్‌కు ఇండియా విజ్ఞప్తి

పాక్, చైనా అంగీకారం కేవలం యాదృచ్ఛికమట

సర్దార్ స్వరణ్ సింగ్‌కు అయూబ్ వివరణ

రావల్పిండి, డిసెంబరు 27 (పి.టి.ఐ.)

చైనా, పాక్ "ఉమ్మడి సరిహద్దు"కు సంబంధించి "సూత్రప్రాయమైన అంగీకారం" కుదిరినట్టు నిన్న రాత్రి వెలువడిన ప్రకటన ఉద్దేశపూర్వకంగా కాకపోయినా చేసిన చర్యకాదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్‌కు నేడు వివరించారు.

ఇండియా, పాకిస్థాన్ మంత్రుల సమావేశంలో పాల్గొంటున్న ఉభయ దేశాల ప్రతినిధివర్గాల నాయకులైన సర్దార్ స్వరణ్ సింగ్, జుల్ఫీ భుట్టోలను ప్రత్యేకంగా తన నివాసానికి పిలిపించుకొని నిన్నటి ప్రకటన కేవలం యాదృచ్ఛికమే అని వివరించారు.

వాస్తవ దృక్పథతో విభేదాలు పరిష్కరించుకోవాలని భారత, పాక్ ప్రతినిధుల ప్రారంభ సమావేశంలో సర్దార్ స్వరణ్ సింగ్ ఉద్ఘాటన

రావల్పిండి డిసెంబరు 27

ఉభయదేశాలమధ్య సుస్థిరమైన సుహృద్భావాన్ని పెంపొందింపచేసి, తద్వారా అన్ని విభేదాలను పరిష్కరించుకోడానికి దోహదంచేసే ఒక సంయుక్త కార్యక్రమ నిర్వహణలో తనతో కలిసివచ్చి పనిచేయవలసిందిగా భారతదేశం నేడు పాకిస్తాన్‌ను ఆహ్వానించింది.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య ప్రేళ్ళు పాతుకుపోయి ఉన్న విభేదాలను, వైషమ్యాలను అపార్థాలనుతొలగించి సుహృద్భావానికి బాట వేయడమంటే అది సామాన్యమైన పనికాదు. ఇది ఎంతో గురుతరమైన కార్యక్రమం. ఈ లక్ష్య సాధనకు ముందుగానే చేయవలసిన కృషి ఎంతో ఉన్నది," అని భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ నేడిక్కడ ప్రారంభమైన సమావేశంలోవ్యాఖ్యానించారు.

సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ఇక్కడ సమావేశంలో ప్రసంగిస్తూ ఉభయదేశాల స్నేహ సుహృద్భావాలను పెంపొందింప చేయడానికి గతంలోని వైమనస్యాన్ని తొలగించడానికి నాలుగు అంశాలతో కూడిన ఒక కార్యక్రమాన్ని సూచించారు.

వాస్తవ దృక్పథంతో అన్ని విభేదాలను పరిష్కరించుకోడానికి అనువరించదగు మార్గాలను ఈ కార్యక్రమం సూచిస్తున్నది. ఈ కార్యక్రమంలోని ప్రాథమిక అంశాలను ఆచరణలో పెట్టగలిగితే మనం గొప్ప ఫలితాలను సాధించినట్లే భావించ వచ్చునని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

సుహృద్భావానికి దోహదం

కేవలం నింబా పూర్వకమైన బహిరంగ ప్రకటనలను నిలిపి వేయడం ద్వారానే కాక, పరస్పరం మరింత సహనంతో వ్యవహరించాలని, ఉభయుల మధ్యగల సంబంధాలలోని విశిష్టాంశాలను ఇతోధికంగా ఉగ్గడించడం ద్వారా కూడా సుహృద్భావాన్ని పెంపొందించడానికై కృషి సలుపడం ఉభయ ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని తాను పేర్కొన గోరుతున్నట్టు సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

పరస్పర విమర్శలను, నిందలను పూర్తిగా నిలిపివేసి ఇంతకు పూర్వమే ఉభయ దేశాలలోని అగ్ర నాయకులు పెక్కు పర్యాయాలు ప్రకటించినట్టుగా సుహృద్భావం వ్యాప్తికై విస్తృత ఉద్యమం నిర్వహించాలని ఆయన సూచించారు.

అయూబ్‌తో ప్రతినిధివర్గ నాయకుల సంభాషణలు

70 నిముషాల సేపు చర్చలు జరిపిన అనంతరం ఉభయ ప్రతినిధివర్గాల నాయకులు హఠాత్తుగా సమావేశ మందిరం నుంచి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అధికార నివాసానికివెళ్ళి, ఆయనతో సమాలోచనలు జరిపారు.

సింధ్ రాష్ట్రంలో భారం రోజుల పాటు పర్యటన జరిపేందుకై బయలు దేరివెళ్ళేముందు వారుభయులతోను సంప్రదించగోరి, అయూబ్ స్వయంగా వారిని రమ్మనిపిలువనంపినట్టు తెలుస్తు

(మిగతా 5వ పేజీలో)

పొదుపుచేసి రక్షణ కృషికి తోడ్పడండి

చైనా పాకిస్తాన్‌ల లాలూచీకి నిదర్శనం

పాక్ ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దు నిర్ణయ ప్రకటనపై భారత ప్రభుత్వ వ్యాఖ్య

న్యూఢిల్లీ డిసెంబర్ 27 (యు. ఎన్ ఐ)

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతానికీ సింకియాంగ్ రాష్ట్రానికీ మధ్యగల సరిహద్దు నిర్ణయంపై సూత్ర ప్రాయంగా పూర్తి అంగీకారం "కుదిరినట్టు చైనా పాకిస్తాన్ ప్రభుత్వాలు నిన్నటి రోజున వెలువరించిన ప్రకటన," పెకింగ్ రావల్పిండి వరాలు పూర్తిగా లాలూచీ పడాయనే విషయాన్ని ధృవపరుస్తున్నది" అని భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

కాశ్మీర్ సమస్య ప్రధానాంశంగా ఇండియా పాకిస్తాన్ చర్చలు ప్రారంభం కానున్న తరుణమే తమ "పక్షపాతాన్ని ప్రకటించడానికి తగిన అదనుగా చైనా పాకిస్తాన్ ప్రభుత్వాలు భావించడం మరింతగా వ్యయాన్ని కల్గిస్తున్నదని కూడా ఆయన అన్నారు

కాశ్మీర్ భూభాగ విషయమై చైనా పాకిస్తాన్ ప్రభుత్వాలు పదుర్పుకొనే ఒప్పందాన్ని "ఇప్పుడు లేక ఇక మీదట" ఎన్నటికీ ఇండియా గుర్తించబోదని ఇదివరకే సుస్పష్టంగా భారత ప్రభుత్వం ప్రకటించినదనని ఆయన పునరుద్ఘాటించారు

కాశ్మీర్‌లోని ఆ ప్రాంతాలలోని పాకిస్తాన్ ఉనికే "న్యాయవిరుద్ధం"గనక అలాంటి ఒప్పందం కూడా న్యాయ విరుద్ధమే కాగలదని ఆయన వివరించారు.

ఈ విషయంపై ఇండియా వెంటనే ఏదైనా చర్యగైకొనేది లేనిదే అధికార ప్రతినిధి పేర్కొన జాలనప్పటికీ, పెకింగ్, రావల్పిండి ప్రభుత్వాలకు త్వరలోనే తీవ్ర ఆక్షేపణలను అందజేయడం జరగగలదని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

'ఉదేశ పూర్వకంగా జరిగినపనే'

కాశ్మీర్ సమస్యపై రావల్పిండిలో నేడు ఇండియా, పాకిస్తాన్ మంత్రుల స్థాయి సమావేశం ప్రారంభం కానున్న తరుణం నిన్న

[మిగతా 5వ పేజీలో]

ప్రధానితో గాల్‌బ్రైత్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

అమెరికా రాయబారి శ్రీ జాన్ కె. గాల్‌బ్రైత్ నేడు ప్రధానిని కలుసుకుని మాట్లాడారు.

రావల్పిండి చర్చలలో పాల్గొనే నిమిత్తం భారత ప్రతినిధివర్గం ఈ నెల 26వ తేదీన ఢిల్లీ నుండి బయలుదేరి వెళ్ళింది. ప్రతినిధివర్గం రావల్పిండికి బయలుదేరి వెళ్ళడానికి ముందు పాలం విమానాశ్రయంలో తీసిన ఫోటో. చిత్రంలో ఉన్నవారు (ఎడమనుండి కుడికి): శ్రీ ఆర్. యల్. శర్మ (విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ), శ్రీ వై. డి. గుణదేవియా (కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యదర్శి) సర్దార్ స్వరణ్ సింగ్ (కేంద్ర రైల్వే మంత్రి; ప్రతినిధివర్గ నాయకులు,) శ్రీ శంకర్ ప్రసాద్ (కాశ్మీర్ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి) శ్రీ యస్. భోస్రా (విదేశాంగ వ్యవహారాల శాఖ) శ్రీ ఎ. యస్ చిబ్ (విదేశాంగ వ్యవహారాలశాఖ) బ్రిగేడియర్ డి. కె. పాలిత్.

ఇక 'యుద్ధవిరమణ' అమలు చేసే బాధ్యత ఇండియా దేనట

చైనా ప్రధాని చౌఎన్-లై ప్రకటన

పారిస్, డిసెంబర్ 27 (ఎ ఎఫ్.పి)

తమ సేనలు పోరాటాన్ని విరమించి ఉపసంహరించుకొన్న మీదట ఇండియా చైనా సరిహద్దువర్తిత్తి కొంతవరకు మెరుగుపడిందనీ "దీనికి అనుగుణంగా తగు చర్యలు గైకొని సంప్రదింపులకు రావడమే ఇప్పుడు ఇండియా చేయవలసినది" అని చైనా ప్రధాని చౌఎన్-లై నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం ఇక్కడ ఉన్న ముంగోలియా ప్రధాని గౌరవార్థం ఆ దేశ రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ చౌఎన్-లై పై విధంగా అన్నట్టు నిన్న సదరు చైనా వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఇండియా చైనా సంఘర్షణనుశాంతియుతంగా పరిష్కరించుకోవటానికై తాము జరుపుతున్న యత్నాలలో ముంగోలియా సహాయానికి చౌఎన్-లై కృతజ్ఞత తెలిపారు. పొరుగు దేశాలతో సరిహద్దు సమస్యలను స్నేహ సమాలోచనల ద్వారా పరిష్కరించుకోవాలని చైనా ఎల్లప్పుడూ చెబుతూ వచ్చినట్లు ఆయన ప్రకటించారు. ఈ విధానం సౌభ్రాతృత్వ సంబంధాలు కల దేశాల పట్లనే కాక అన్ని దేశాల విషయంలోను వర్తిస్తుంది అని చౌఎన్-లై అన్నారు.

ఇండియా శాంతియుత పరిష్కారానికే తమప్రభుత్వం ఊహించతగిన అన్ని చర్యలను గైకొన్నట్టు ఆయన పేర్కొన్నారు.

"ఆత్మరక్షణార్థం దెబ్బతీయక తప్పని స్థితిలోనైనా చైనా సరిహద్దు రక్షణ దళాలు "యుద్ధవిరమణను తమకు తాముగానే అమలుజరిపి మొత్తం సరిహద్దు పొడవునా ఉపసంహరించుకొన్నాయి" అని ఆయన అన్నారు.

బర్మా, నేపాల్ దేశాలతో తమకుగల క్లిష్ట సరిహద్దుసమస్యలను చైనా విజయవంతగా పరిష్కరించుకొన్నదని ఆయన అన్నారు.

అదే విధంగా పాకిస్థాన్‌కు తమకు "వాస్తవంగా ఉన్న సరిహద్దు నిర్ణయానికై ఇటీవల చర్చలు ప్రారంభించామని, ఇప్పుడు చైనాలోని సింకియాంగ్ రాష్ట్రానికి ఆనుకొనిఉన్న పాక్ రక్షణ బాధ్యత క్రింద ఉన్న ప్రాంతాల సరిహద్దు నిర్ణయంపై సూత్రప్రాయంగా పూర్తి అంగీకారం కుదిరిన"దని ఆయన అన్నారు.

కాంగోలోని మన సేన మార్చివరకు తిరిగి రాకపోవచ్చునట

న్యూయార్క్, డిసెంబర్ 27 (రాయిటర్)

కాంగోలో ఐక్యరాజ్యసమితి సేనలో ఒకే దేశానికి చెందిన దళాలలో అన్నిటికన్న పెద్దదైన భారతదళం (4600 సైనికులు) కనీసం మార్చివరకైనా అక్కడ ఉండగలదని సమితి వర్గాలవారు నిన్న ఇక్కడ అన్నారు.

వీలైనంత త్వరలో తమ సైన్యాన్ని స్వదేశానికి పంపివేయవలసినదిగా ఇండియా కోరినది.

భారత సేనల ఉపసంహరణ గురించి సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ తుది నిర్ణయం గైకొనేనున్నారు. భారత సేనల నిష్క్రమణవల్ల కాంగోలో సమితి సైనికశక్తి దెబ్బతినగలదని ఉథాంట్ భావించిన పక్షంలో ఇండియా తన సేనలను పంపివేయాలని పట్టుదల వహించక పోవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు.

ఇండోనీషియా సైనికులు సుమారు 15 వందల మంది బారుస్సలామ్ మండి కాంగోకు వెళ్ళనున్నారు వీరు కూడా కాంగోకు వెమితే సమితి సైనికుల సంఖ్య 19,800 ల వరకూ పెరుగుతుంది.

భారతదళ ఉపసంహరణతో కాంగోలోని సమితి సైనికుల సంఖ్య 14 వేల వరకూ తగ్గుతుంది భారత దళంలోని 5728 మందిలోనూ 61 మంది వైమానిక సిబ్బందిలోనూ, 939 మంది పాలనా వ్యవహారాల సిబ్బందిలోనూ ఉన్నారు.

40 వేలమంది సైనికులూ 20విమానాలూ తమకు ఉన్నాయని కటాంగా అధ్యక్షుడు మోంబే ప్రకటించినట్టు వార్తలు వచ్చాయి, దానినిబట్టిచూస్తే సమితి సైనికశక్తి ఇంతతక్కువగా ఉండడం ప్రమాదకరమని కొంతమంది పరిశీలకులు అంటున్నారు

కాంగోకు అదనంగా లారీలనూ, జీపులనూ, రవాణా విమానాలనూ పరికరాలేయాలని తమ ప్రభుత్వానికి అమెరికాసైనిక సంఘం సిఫార్సుచేయవచ్చని భావిస్తున్నారు. కాంగో బలానికి వలసిన సైనికావసరాలను పరిశీలించి ఈ సంఘం వాషింగ్టన్ బయలు దేరింది. యుద్ధవిమానాలను కూడా అమెరికా సరఫరాచేసే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. అయితే అమెరికా తనపైఎట్టిమ పంపకపోవచ్చని వారు అనుకొంటున్నారు

జనవరి 3వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్ విశాఖపట్నం రాక

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, డిసెంబర్ 27

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 1963 జనవరి 3వ తేదీన విశాఖపట్నం రానున్నారని తెలుస్తున్నది. ఆ సందర్భంలో యూనివర్శిటీలోనాట్యాచార్య కోరాడ నరసింహారావు కొన్ని కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

చైనా దురాక్రమణ చైనా దుర్బుద్ధి భారతీయుల విద్యుక్త ధర్మం గురించిన బ్యాలెలతో సహా కొన్ని నాట్య ప్రదర్శనాలు వారే తయారు చేసి వారే ప్రదర్శింపబోతున్నారు.

ఈ చైనా దురాక్రమణ ఘట్టాలే 26 జనవరి నాడు అఖిల భారత సంగీత నాటక అకాడెమి వారి ఆధ్వర్యాన శ్రీ నరసింహారావు ప్రదర్శించబోతున్నారు.

కొలంబో మహాసభ ప్రతిపాదనలు అస్పష్టం- నెహ్రూ వ్యాఖ్య

తటస్థ రాజ్యాల యత్నాల ఫలితం ఏమైనా రక్షణ కృషిని మాత్రం విరమించడం జరగదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో మహాసభ రాజ్యాల యత్నాల ఫలితం ఎలా ఉన్నప్పటికీ, దేశ రక్షణ బలసంపదను పటిష్ఠంగా నిర్మించడానికే ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ హామీ ఇచ్చారు.

ప్రజాసోషలిస్టు నాయకుల ప్రతినిధి వర్గంతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ పైవిషయాన్ని చెప్పారు. ఈ ప్రతినిధి వర్గంలో శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ మోహన్ లేక్, శ్రీ ఫరీద్ అన్సారీ మొదలైనవారు ఉన్నారు.

కొలంబో మహాసభ రాజ్యాల ప్రతిపాదనలు "అస్పష్టంగా"ఉన్నట్టు తనకు తోచినదని కూడా ప్రధాని అన్నారు.

అయితే ఆయన ఈ అభిప్రాయాన్ని మరింత వ్యక్తపరచి వివరంగాచెప్పలేదు. రెండుపార్టీలలో సింహళ ప్రధాని భారతదేశానికి వామన్నారనగా ఇప్పుడు ముందుగా ఈ ప్రతిపాదనలను గురించి వ్యాఖ్యానించడం సమంజసంగా ఉండదని శ్రీ నెహ్రూ అన్నారు.

పార్లమెంటు ఆమోదించిన తీర్మానం దృష్ట్యాను, శ్రీ నెహ్రూ ఇటీవల చేసిన ప్రకటన దృష్ట్యాను, కనీసం సెప్టెంబర్ 8 నాటి పరిస్థితిని పునరుద్ధరించే తప్ప చైనాతో చర్చలకు దిగరాదనే పైఖరికి గట్టిగా కట్టుబడి ఉండాలని పి.యస్.పి. నాయకుడు ప్రధానిని అభ్యర్థించారు.

ప్రస్తుతం జరుగుతున్న శాంతి యత్నాల ఫలితంఏమైనప్పటికీ ఫలితాంశంలో పరిస్థితిలో ప్రతిష్టంభన ఏర్పడేట్లు చేయరాదని పి. యస్. పి. నాయకులు సూచించగా ప్రతిష్టంభన ఏర్పడబోదని శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు. హెరాల్డ్ న్యూస్ పేపర్స్ చీఫ్ ఎడిటర్ హెర్బ్లిన్‌తో ఇంటర్వ్యూలో శ్రీ కృష్ణ మీనన్ పై ప్రధాని చేసిన ఒక రిమార్కును గురించిస్పష్టీకరించవలసిందిగా కామత్ ప్రభృతులు కోరారు,

చైనా దురాక్రమణ ఎదుర్కొనలేని స్థితిలో దేశం ఉండరానికి కారణాలపై తగినంత తరుణంలో విచారణ జరుపగలనని శ్రీ నెహ్రూ పార్లమెంటులో చేసిన వాగ్దానాన్ని కూడా వారు ఆయనకు జ్ఞాపకం చేసారు.

ఈ వాగ్దానానికి ఇప్పటికీ తాను కట్టుబడి ఉన్నానని శ్రీనెహ్రూ అన్నారని పి. యస్. పి. నాయకులు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని విషయాలపై ప్రభుత్వ శాఖ ద్వారా విచారణ ప్రారంభించడం జరిగిందని కూడా శ్రీ నెహ్రూ తెలిపినట్టు నాయకులు అన్నారు. కేంద్ర న్యాయ మంత్రి అటార్నీ జనరల్ వదపుల సంలీన ప్రతిపాదనను గురించి ప్రస్తావించి ఇంగ్లండ్‌లో అటర్నీ జనరల్ మంత్రి వర్గ సభ్యుడేనని ప్రధాని అన్నారు.

'లఢఖ్‌లో సేనల ఉపసంహరణ, సూచనలు లేవు'

విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

లఢఖ్ నుండి చైనా సేనలు ఉపసంహరించిన సూచనలేవీ ఇంతవరకు కానరావడం లేదని విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలిపారు. నేఫాలోని కొన్ని ప్రాంతాలలో సివిల్ పాలన పునరుద్ధరించబడింది. కూడా ఆయన అన్నారు.

ఈ నెలలో కూడా చైనా సైనికులకాల్పులు

వాలాంగ్ రంగం, డిసెంబర్ 26 సిట్వా

తమకు తాముగా యుద్ధ విరమణ ప్రకటించిన రెండు వారాల తర్వాత కూడా నేపా తూర్పు మండలంలో వాలాంగ్ రంగంనుండి స్థావరాలకు తిరిగి వస్తున్న భారత దళాలపై చైనా సైనికులు యీ నెల 3వ తేదీన కాల్పులు జరిపారు.

సింహళ ప్రధాని పెకింగ్ పయనం

కొలంబో, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

కొలంబోలో జరిగిన ఆరు ఏకూటమికి చెందిన రాజ్యాల సమావేశం చేసిన ప్రతిపాదనలను చైనా ప్రధాని చౌఎన్-లైకి సమర్పించడానికి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేటి ఉదయం ఇక్కడి నుంచి పెకింగ్ ప్రయాణమై వెళ్ళారు.

ఆమె పార్లమెంటరీ కార్యదర్శి ఫెలిక్స్ బండారనాయకే కూడా వెళ్ళారు.

ఆమె డిసెంబరు 31వ తేదీ నాటికి పెకింగ్ చేరుకుంటారు. జనవరి 9వ తేదీ వరకు అక్కడఉండి ఆమె న్యూఢిల్లీకి వెడతారు.

శ్రీమతి సిరిమావో తమఅధికార నివాసగృహం "టెంపుల్ ట్రీస్"నుంచి విమానాశ్రయానికి బయల్దేరేముందు బౌద్ధ సన్యాసులు "పెరపెరి"లో శ్లోకాలు చదివి ఆశీర్వదించారు.

విమానాశ్రయంలో శ్రీమతి సిరిమావోను గవర్నర్ జనరల్ విల్లియం గోపల్లవ, మంత్రులు, దౌత్యాధికారులు పిడ్కోలు చెప్పారు.

జనవరి 15 నాటికి ఆమె స్వదేశానికి తిరిగి వస్తారు.

దక్కిన్ క్రానికిల్, ఆంధ్రభూమి జాతీయ రక్షణనిధికి సమూలైన విరాళాల మొత్తం రు. 1,88,506—87

దూమపాన ఆచారం

విందులో ధూమపానం తగునా!



మర్యాదైన విందులయందు ధూమపానం ఈనాడు నిషేధం కాదు. ప్రతిష్ఠానమందును సిగరెట్ గాని, బీడీగానీ వెలిగించి వుంచబడిన యడల మీరు విరాటంకంగా ధూమపానం చేయవచ్చును, బీడీదిపాత్ర ఉంచబడినప్పుడున్ను, సిగరెట్లు అందరికీ పంచబడినప్పుడున్ను మీ స్వంత సిగరెట్ ముట్టించుకుంటుల మంచి మర్యాద.

మామపానమునకు బహుళకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చిన్నవి దమ్ము పరమూ మంచివి

ప్రత్యేక సంమిశ్రమ కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 462 TEL Greens' Adv.

పంచాంగం

శుక్రవారం

28-12-1962

శ్రీ శుభకృత సంవత్సర శుద్ధవిదియ రాత్రి 8-21 వరకు. పూర్వాషాఢ ఉదయం 8-18 వరకు. వర్జ్యం సాయంత్రం 4-15 మొదలు 5-50 వరకు పూర్వాషాఢ తరువాత రాత్రి 2-45కి ప్రారంభం.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు తేజి ప్రతిసూలు తేజి. నూనెదినుసులు తేజి. మిరియాలు ధర పెరుగుదల

రైతులకు:- ఉదయం వికువు. కొనుటకు మంచిది తరువాత బావు త్రవ్వుటకు. బలము పెట్టుటకు కోడి అనుకూలము

మంచి చెడ్డలు:- ప్రయాణ దావాలు చాకలుదేయుటకు ఉపసూల్లకు. కాంట్రాక్టులు. అగ్రిమెంట్లకు, ఉపకారాలు దేయుటకు. శుభకార్యాలకు మీటింగులకు హాజరగుంటకు,అధికార్ల దర్శనుకు,నూతన ఉద్యోగంలో చేరుటకు, వ్యాపారవృద్ధికి అను కూలము

అదృష్ట సంఖ్యలు:- 6-0-1

ఆంధ్రభూమి

శుక్రవారం 28 డిసెంబరు, 62

పెకింగ్ మాయోపాయం

చైనా నియంతల వంచనా శిల్పానికి అంతెక్కడ? అని ప్రశ్నించుకుంటే. అంతమనేది ఉండదని రాజాజీ చెప్పనే చెప్పారు. "చైనావాడు మనల్ని నమ్మించి మోసం చేశాడు" అని ప్రధాని నెహ్రూ. కృష్ణమీనన్‌లు అంటే. "మోసం చెయ్యడమే శత్రువు వంతు; ఆ సంగతి తెలుసుకుని, శత్రువును నమ్మకండా ముందు జాగ్రత్త పడడం మన కర్తవ్యం"— అన్నారు రాజాజీ; అడుగడుగునా. క్షణక్షణమూ చైనావాడు మనల్ని దగా చేసి ఊపిరి తీసుకోనివ్వకండా చేస్తున్నాడు.

పాకిస్తాన్ నియంతతో కలిసి చైనా నియంత వేసిన సరికొత్త మోసపు టెత్తు ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దులపై "ఒడంబడిక"కు రావడం. చైనాకూ పాకిస్తాన్ కూ సరిహద్దు అనేది ఎక్కడుంది? ఒకదాని నొకటి అనుకుని లేవుకదా?— అంటే ఉందంటారు వాళ్లు. చైనాలోని సింకియాంగ్ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్నది ఆక్రమిత కాశ్మీర్. అది ఇండియాకు చెందుతుంది. అత్తసొమ్ము అల్లుడు ధారపోశాడన్నట్లు. దౌర్జన్యంగా పాకిస్తాన్ కబళించిన కాశ్మీర్ భాగంపై సార్వభౌమికాధికారం పాకిస్తాన్‌కు అంటగడుతున్నారు చైనా వంచకులు. ఇలాగ అంటగట్టే హక్కు చైనాకు లేదు. కాశ్మీర్ పై సార్వభౌమికమైన హక్కు పాకిస్తాన్‌కు లేదు ఏ విధమైన హక్కులూ లేని ఉభయులూ కలిసి ఒడంబడిక చేసుకున్నారు!!

పంచాగం చూసి సరిగ్గా ముహూర్తం ఎంచుకుని చైనా నియంత గడుసుగా కొన్ని చదురింగపు టెత్తులు వేస్తున్నాడు. మన అట కట్టించాలని చూస్తున్నాడు. శ్రీమతి సిరిమావో బండారు నాయకేగారు నిన్న బయలుదేరి పెకింగుకు ప్రయాణం కట్టారు. ఆమె సంచీలో కొలంబో రాజ్యాల ప్రతిపాదనలున్నాయి. పెకింగ్‌లో ఏకంగా పదిరోజులు మకాం వేయడానికి ప్రొగ్రామ్ వేసుకున్న శ్రీమతి సిరిమావో. మావోతో బహుశా చర్చలు జరుపుతారు. ఆ సందర్భంలో తమ బుద్ధిమంతనం గురించి హామరస్యమైన నడవడిక వివరించి ఆమెను నమ్మించడానికి మావో, చౌఎన్-లైలు కొన్ని జిత్తులమారి ఎత్తులు ఎత్తారు అందులో ఒకటి పాకిస్తాన్ తో సరిహద్దు ఒడంబడిక. మరొకటి ఔటర్ మంగోలియాతో సరిహద్దు ఒడంబడిక.

సౌలభ్యం కోసం ఆదేశాన్ని ఎగువ మంగోలియా అందాము అటుపక్క రష్యా యిటుపక్క చైనా నడుమలో ఎగువ మంగోలియా ఉంది దానిని అనుకుని ఉన్న ఎగువ మంగోలియా చైనా ఆధీనంలో ఉంది ఎగువ మంగోలియాపై ప్రాబల్యానికి నిరకాలంగా చైనా ప్రయత్నిస్తున్నా. యింతవరకూ సఫలం కాలేదు. ఆ దేశం నామ మాత్రంగా సర్వ స్వతంత్రమైన రిపబ్లిక్ గా ఉన్నా నిజానికి సోవియట్ రష్యా సంరక్షణలో ఉంది. ఇండియా - చైనాల మధ్య టిబెట్ ఎలాంటిదో. చైనా-రష్యాల మధ్య ఎగువ మంగోలియా అలాంటిది. రష్యన్ పాలకవర్గానికి అనూచానంగా నిశితమైన దూరదృష్టి ఉంది కనుక ఎగువ మంగోలియా ఎప్పుడూ తమ సంరక్షణలో ఉండేటట్లు గట్టి ఏర్పాట్లు చేసుకున్నారు. చైనా పలుకుబడికి అక్కడ స్థానం లేకండా చేశారు. ఇంకెక్కడైనా జాపగాని వంగతోట దగ్గిర కాదన్నట్లు, ఎగువ మంగోలియా దగ్గిరకు వచ్చేసరికి. సాటి కమ్యూనిస్టు బంధువైన చైనాను దూరంగా ఉంచింది రష్యా.

సిద్ధాంతాలకంటే స్వప్రయోజనం ముఖ్యం అంటే అదే అర్థం. అలాంటి దూరదృష్టిలేని మన పాలక వర్గం. టిబెటును చైనా కబళించివేస్తే కిమ్మనకండా ఊరుకుంది. 1950 నాటికి చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం వయస్సు పదాది దాటలేదు. అప్పట్లో మనమే బలంగా ఉండేవాళ్లం. ఐనా మన ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది.

సరే ఇవాళ సంగతి చూద్దాం. అటు సిరిమావో గారు పెకింగ్ బయలుదేరారు. ఇటు మన ప్రతినిధివర్గం రావల్పిండిలో ఉంది. కాశ్మీర్ గురించి చర్చలు జరుపుతోంది సరిగ్గా సమయం చూసి రెండు బాంబులు పేల్చాడు మావో. ఆక్రమిత కాశ్మీర్ పై పాకిస్తాన్ సార్వభౌమికాధికారాన్ని గుర్తించి, "తథాస్తు" అన్నట్లు సరిహద్దు ఒడంబడిక చేసుకున్నాడు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు. పాకిస్తాన్‌ను మచ్చిక చేసుకున్నాడు; రావల్పిండి చర్చల్లో మన కాలికింది పీట లాగేశాడు. చర్చలు సామరస్యంగా ముందుకు సాగడం ఎలాగ? మన మీద కసికొద్దీ ఆ పనిచేసి చర్చలు ప్రారంభం కాకండానే ముందరి కాళ్లకు బందం వేశాడు. "చూడండి మేమెంత తగు మనుషులమో! ఎగువ మంగోలియాతో, పాకిస్తాన్ తో, లోగడ నేపాల్ తో, బర్మాతో.— మా యిరుగు పొరుగు దేశాలన్నింటితోనూ ఎంతో సమరసంగా. సరసంగా. సరిహద్దు ఒడంబడికలు చేసుకున్నాం అంటే. మేమెంత మంచి వాళ్లమో చూడండి! తగా యిదా ఒక్క ఇండియాతోనే వస్తున్నదంటే ఢిల్లీ పాలకులు పేచీకోరులనడానికి ఇంతకన్న సాక్ష్యం ఏం కావాలి?" — అని ప్రపంచానికి- ముఖ్యంగా ఆఫ్రికా-ఆసియా రాజ్యాలకు- నచ్చచెప్పడానికి చైనా యీ గడుసు ఎత్తులన్ని

వినాయకుడి వీణ

"సర్వేజనా కాంచన మాత్రయంతి —అని లోకానుభవం తీర్చించుకున్న ఆర్షఋషులన్నారు కాంచనం కోసం అలనాడు యుద్ధాలు, దొంగతనాలు, దోపిడీలూ జరిగాయి. నేడూ జరుగుతున్నాయి ఐతే నేడు కాంచనం కోసం యుద్ధాలు జరగడం లేదుగాని యుద్ధసామగ్రి కాంచనం అవసరమైంది ఆభరణాలను ఆయుధాలుగా మార్చవలసిందని ప్రభుత్వం మనలను ప్రబోధిస్తున్నది యుద్ధసామగ్రి కొనడం కోసం కాంచనం కావాలి; అందుకే కాంచనదానం పడుతున్నది ప్రభుత్వం దేశభక్తి ప్రేరితులైన ప్రజలు యథాశక్తి దానమిస్తూనే ఉన్నారు బంగారం కాండ్ల పథకాన్ని ప్రారంభించింది ప్రభుత్వం. కాని అనుకున్నంతగా గుప్తబంగారం వెలికి రావడం లేదు అలాగంటే మొరార్జీ దేశాయ్‌గారు అంగీకరించడంలేదు. "కాండ్ల పథకం విఫలమైనదా" అని మొరార్జీగారిని వెన్నన్న విల్లా గ్రామ్ (మధ్యప్రదేశ్)లో ఒక విలేకరి ప్రశ్నిస్తే "విఫలం కాలేదు"ని సమాధానమిచ్చారు.

* * *

గంభీరంగా సమాధానమిచ్చారే గాని, దాక్కున్న బంగారాన్ని బయటకు రప్పించడానికి ఆర్థిక మంత్రి కొత్త కొత్త పథకాలువేస్తూనేఉన్నారు ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా బంగారం ధరలు తగ్గడం లేదేమని విలేకరి ప్రశ్నిస్తే, "కొంచెం ఓపిక పట్టండి ఏం జరుగుతుందో చూద్దురుగాని!" అని జవాబిచ్చారు. వెల రోజుల క్రితం కూడా ఆయన అలాంటి జవాబే చెప్పారు. పదేపదే ఆయన అలా హామీ లిస్తున్నా. కాంచనం ధర మాత్రం తగ్గడం లేదు. అంచేత "ప్రజలెవరూ బంగారం కొనవద్దు" అని హెచ్చరిస్తున్నారు. బంగారం కొనడం దేశద్రోహం అని శపిస్తున్నారు. చివరకు పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే ఎవరైనా బంగారం కొనడానికి "పెర్మిట్టు" కావలసిన పథకాన్నొక్కటి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నదట. అంటే అదొక రకం రేషనింగు, పెళ్ళి కూతురికి మంగళసూత్రాలు కావలసి వచ్చినా, పెళ్ళి కొడుక్కి ఉంగరం కావలసినచ్చినా యిక ముందు దరఖాస్తు పెట్టుకుని ప్రభుత్వం నుండి పెర్మిటు తెచ్చుకోవాలన్నమాట.

* * *

మొరార్జీ గారిలో ఉన్న విశిష్టత ఏమిటంటే తాము తీసుకోదలుచుకున్న చర్యలనన్నింటినీ ముందుగానే చెప్పి హెచ్చరిస్తారు. తీసుకునే చర్య ఏదో గప్ చుప్ గా, అకస్మాత్తుగా తీసుకుంటే ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతేగానీ తాపామర్చావేసి ముందుగానే చెప్పి కరి ప్రశ్నిస్తే, "ఏం జరుగుతుందో చూద్దురుగాని!" అని జవాబిచ్చారు. వెల రోజుల క్రితం కూడా ఆయన అలాంటి జవాబే చెప్పారు. పదేపదే ఆయన అలా హామీ లిస్తున్నా. కాంచనం ధర మాత్రం తగ్గడం లేదు. అంచేత "ప్రజలెవరూ బంగారం కొనవద్దు" అని హెచ్చరిస్తున్నారు. బంగారం కొనడం దేశద్రోహం అని శపిస్తున్నారు. చివరకు పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే ఎవరైనా బంగారం కొనడానికి "పెర్మిటు" కావలసిన పథకాన్నొక్కటి ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నదట. అంటే అదొక రకం రేషనింగు, పెళ్ళి కూతురికి మంగళసూత్రాలు కావలసి వచ్చినా, పెళ్ళి కొడుక్కి ఉంగరం కావలసినచ్చినా యిక ముందు దరఖాస్తు పెట్టుకుని ప్రభుత్వం నుండి పెర్మిటు తెచ్చుకోవాలన్నమాట.

* * *

మొరార్జీ గారిలో ఉన్న విశిష్టత ఏమిటంటే తాము తీసుకోదలుచుకున్న చర్యలనన్నింటినీ ముందుగానే చెప్పి హెచ్చరిస్తారు. తీసుకునే చర్య ఏదో గప్ చుప్ గా, అకస్మాత్తుగా తీసుకుంటే ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతేగానీ ప్రాగాకముందే మూడు కొత్త కేసుల పార్టీలవారు వచ్చి ఆఫీసులో కూర్చున్నారు, క్లయింటు తెచ్చిన రికార్డులను పరిశీలిస్తూ; వారు తమ తపన, ఆవేశం తీరేటట్టుగా చెప్పుకు పోతున్న కథా కథనాలని వింటూ, వారు ఇచ్చిన అడ్వాన్సు జాపతు నోట్లని. లెక్కపెట్టి పెట్టినట్టుగా లెక్కించి సరిచూసుకుని డ్రాయరు సొరుగులో వేసుకున్నారు లాయరుగారు. గోడమన్న గడియారం తంగు తంగున పదికొట్టింది. భోజనం కానిచ్చి కోర్టుకు వెళ్ళే వైపైమైందని; పార్టీలకు వెళ్ళవలసిందిగా సెలవిచ్చి; డ్రాయరులో పెట్టిన నోట్లమ చేత తీసుకుని నిదానంగాచూస్తే ఏముంది?.... లాయరు గారి గుండెలు అతివేగంగా కొట్టుకో సాగాయి దాంతో మరింత పరిశీలనగా ఆనోట్లని అటూ ఇటూ తిప్పిచూస్తే. అందులో వాలుగు వంద రూపాయల నోట్లు దొంగనోట్లే.... నోటుకి మధ్యలో కనీ కనపడని గీటులేదు; పాతనోటులో పోల్చి చూస్తే వైజాగ్ కాస్త చిన్నది; సంవత్సరమా అంటే జాతీ సంవత్సరపు అంకెలు .... అసలే లాయరు గారాయె .... ఆ పరికొత్త వందరూపాయల నోట్లని, పాత వంద రూపాయల నోటుని పక్క పక్కనే పెట్టుకు చూస్తే అంతకు పదింతలు అనుమానా లెక్కువై గుండె గాభరా ఎత్తి పోయింది. మూడు పార్టీల వాళ్లు ఇచ్చిన డబ్బు. అందులో ఎవరిచ్చిన నోట్లో అవి ఎలా తెలుస్తుంది? .... ఎవరిని తకీమని అడగటం?.... ఏమైనా సరేనని వాళ్ళని అడిగేస్తే, వాళ్ళు మనసు కష్టపెట్టుకుని తనమీద లేనిపోని యాగీ చేస్తే?.... తనకిచ్చిన ఆ పెద్ద పెద్ద కేసుల్ని తీసుకు పోయి మరొక లాయరు కిచ్చేస్తే!.... ఆ కథ మరికొంచెం ముందుకు పాకి, మిగతా పార్టీల వాళ్ళు కూడా జారుకుంటూ పోతారేమో!.... పోనీ తమ గొడవ పెట్టుకోకుండా నోట్లు వాలుగూ పోలీసుల కప్పగిస్తే.... అప్పుడూ ఆకేసు దర్యాప్తు, సాక్ష్యులుపాడూ....అది మరీ గొడవా....ఇలాంటి ఆలోచనలతో పతమతమయి పోతున్న లాయరు గారికి ఆయన ధర్మపత్నిగారు ఒక అమూల్యమయిన సలహా ఇచ్చేసారు, "ఏగొడవామనకొద్దు....వాలుగువందలు మనవి కావనుకుందాం అంతే, ఎన్ని ఖర్చులు చేయడం లేదు దూబరాగా.... ఒక ఖర్చు చేసామనుకుందాం .... ఒక అగ్గిపుల్ల అంటించేసి ఇక వాటి ఊసు మర్చి పొండి!" అని.

ధర్మపత్ని సలహా సబబే అనిపించిదా ఎంతైనా లాయరు కదా "చూద్దాం" అనుకుని కోర్టుకు వెళ్ళేటప్పుడు ఆ వాలుగు నోట్లని బాంక్‌లో ఇచ్చి,మూడు నోట్లని తన కరెంటు అకౌంటులో వేయమని,ఒక నోటుకి చిల్లర నోట్లని ఇమ్మని అడిగి, ఎలాంటి సమాధానానికి తట్టుకోవలసివస్తుందోనని ముఖంఅటుతిప్పుకొని ఆరాటాన్ని అణచుకోవడానికి ప్రయత్నిస్తూసిగరెట్ వెలిగించారు. వాలుగు నిముషాలలోనే తనచేతికివచ్చిన చిల్లర నోట్లను చూసుకుంటూ; ఆశ్చర్యాన్ని పైకి కనబర్చకుండా సంబాళించుకుని "వందరూపాయల నోట్లేమిటి మరీచిన్న సైజులు వస్తున్నాయి." అన్నారు యాథాలాపంగా అన్నట్టు

"అంతేసార్. ఈనారి కొత్తనోట్లలో చాలా మార్పులొచ్చాయి" అన్నాడు కాషియర్ లాయర్ గారికిమనసులో కొత్త నోట్లని కాల్చివేయమని సలహాఇచ్చిన భార్యామణిమీద ఎక్కడలేని కోపం వచ్చేసింది.

ఇంతకీ చెప్పొచ్చిందేమిటంటే కాగితపు డబ్బులవల్ల దేశపు ఆర్థిక విధానానికి ఎంతో తోడ్పాటు: వ్యవహార విషయాలలో అతిసులువు పరస్పర మాట వాస్తవమే అయినా; ఇలాంటి చెడుకులు మాత్రం అడపాదడపా తగులూనే ఉన్నాయి ప్రజానీకానికి. కాగితంస్థానే వెండి బంగారాలయితే ఇలాంటి తమాషాలు ఉండేవామరి!

(మిగతా 8 వ కాలంలో)

నిరాయుధీకరణకు తొలిమెట్టు

అణ్వాస్త్ర పరీక్షల నిలుపుదల

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నూతన సంవత్సర సందేశం

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 27

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తమ నూతన సంవత్సర సందేశంలో అణ్వాస్త్ర పరీక్షల నిలుపుదల ఈ జనవరి ఒకటి వరకు సంభవం కాకపోవచ్చునని అయితే ఈ మార్గంలో కొంత అభివృద్ధి సాధింపబడిందని ఆగామి సంవత్సరంలో ప్రపంచ రాజ్యాలు శాంతిస్థాపనకు గట్టి కృషి సలుపగలవని తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ప్రపంచమంతటా పారిశ్రామ్యం గల వ్యక్తులలోనేకాక సాధారణ జనంలోను స్త్రీలలోనుకూడా అణ్వాస్త్ర మారణ హోమంకు ప్రత్యామ్నాయం నిరాయుధీకరణ మార్గంలో అభివృద్ధి అన్న భావం గట్టిగా పాదుకొన్నదని కూడా ఆయన తనసందేశంలో పేర్కొన్నారు.

1963 జనవరి ఒకటివరకు అణ్వాస్త్ర పరీక్షలన్నీ నిలిచిపోవాలని సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించినప్పటికీ అట్లా జరుగకుండా పోవడం దురదృష్టకరమని జనీవాలోగల తమసహచరులు నిశ్శస్త్రీకృత ప్రపంచ సాధనకు ఇది మొదటి మెట్టుగా గుర్తించి తత్సాధనా కార్యక్రమంలో నిమగ్నులు కాగలరనికూడా ఆయన తమ ఆశాభావాన్ని వెల్లడించారు.

కాశ్మీర్ ప్రస్తుత ప్రతిపత్తిని మార్చరాదు

నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంటు కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, డిసెంబర్ 27 (ఏ యస్. యస్)

కాశ్మీర్ ప్రస్తుత ప్రతిపత్తిని యథాతథంగా అంగీకరించి ఇతర ముఖ్య సమస్యలన్నిటిని పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని పాకిస్తాన్ నాయకులకు నేషనల్ లిస్టు కాశ్మీర్ ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యం. హాషిమ్ యం. యల్. ఏ నేడొక ప్రకటన ద్వారా కోరారు.

జప్రుల్లాఖాన్ సూచించినట్టు పాయుధ సంఘర్షణే వస్తే భారతీయులైన కోటి మంది ముస్లిములు తమ మాతృభూమి రక్షణకు నడుం కట్టగలరని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో ఆంగ్లో అమెరికన్ కూటమి విధానం భారత ఉపఖండాన్ని కమ్యూనిజం బారిమండి రక్షణ కోసం మాత్రమేకాక తమ ప్రభావాన్ని పరివ్యాప్తం చేసుకోవటానికి కూడా ఉద్దేశింపబడిందని భారత పాకిస్తాన్లు సర్వస్వతంత్ర రాజ్యాలుగా దాని నెదుర్కొనాలని కాశ్మీర్ ప్రజలు శక్తి గులాం మహ్మద్ ఈనాయకత్వాన భారతదేశంలోనే ఉంటూ తమ ఆర్థిక విమోచనకై కృషి చేసున్నారని శ్రీహామిలన్నారు.

కాశ్మీర్ ప్రస్తుత ప్రతిపత్తిని మార్చే పరిష్కార మార్గమైన భారత దేశంలోని ముస్లిములతో ఇతర కులాలవారి సోదర భావంపైన దెబ్బ తీయగలదని కూడా ఆయన అన్నారు.

జంగారెడ్డి గూడెం పాఠశాల

ఏలూరు, డిసెంబర్ 27 (వ్వ. వి.)

జంగారెడ్డి గూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులు రు 200 టివర్లు రు. 116 దేశరక్షణనిధికి విరాళాలు పోగుచేసి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుకు అందజేశారు.

"నెహ్రూ విధానాల సంరక్షణకు పూనుకోవాలి"

కమ్యూనిస్టులకు రాజబహాదుర్ గౌడ్ ఉద్బోధ

హైదరాబాదు, డిసెంబర్ 27 తటస్థ, శాంతియుత సహజీవనం, ఆర్థిక వ్యవస్థ ప్రజాతాంత్రికమైన అభివృద్ధి,ప్రజాస్వామ్యం, సామ్యవాద ఆశయం మొదలైన ప్రాథమిక జాతీయ విధానాలపై అభివృద్ధి నిరోధకులు దాడి ప్రారంభించడం దృష్ట్యా నేటి అత్యవసర పరిస్థితిలో కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు మిత్రులు ఈ విధానాల రక్షణకై పాటిస్తున్న రాజకీయ కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యం ఉన్నదని డాక్టర్ రాజబహాదుర్ గౌడ్ ఇక్కడ కబాడీగూడాలో పార్టీ కార్యకర్తల సుద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

రక్షణ ప్రయత్నాలకు దోహదంచేస్తూ అభివృద్ధి నిరోధకుల వత్తిడిని ఎదుర్కొనాలని ఆయన తమపార్టీకార్యకర్తలకు బోధించారు.

ఉత్తర సరిహద్దులలో పోరాట విరమణ జరిగినప్పటికి చైనీస్ నాయకుల దృక్పథంలో, రాజకీయవైఖరిలో ఎట్టి మార్పు గోచరించడం లేదని ఆయన అన్నారు. కాబట్టి సంతృప్తిపడి ఇంతటితో ఊర్కొని అలక్ష్యం వహించడం తగదనికూడా ఆయన హెచ్చరించారు.

ఇట్టిపరిస్థితిలో కాశ్మీర్ సమస్యాన్యాగా చెల్లించి పాకిస్తాన్‌తో శాంతిని కలయికను కొనుక్కోవలసిందిగా భారత దేశంతో బ్లాక్ మెయిలింగ్ ప్రారంభమైనది. కాబట్టి ప్రధాని ఆయన మూల విధానాలను సమర్థించడానికి సంపూర్ణ జాతీయ సమైక్యత, సమగ్రత అవసరమని యువకుల పార్టీద్వేషాలకు స్వస్తి చెప్పి పరిస్థితి నెదుర్కొనాలని, రాజకీయ కార్యకర్తలు స్వల్పమైన పోటాపోటీలను విస్మరించాలని ఆయన కోరారు.

వినోబాతో చర్చలకు అమెరికా శాంతిదూత నబగ్రామ్ పయనం

కలకత్తా, డిసెంబర్ 27 (యు. ఎస్. ఐ)

ప్రపంచ శాంతి దళ సహాధ్యక్షులూ, అమెరికన్ పత్యాగ్రహి అయిన ఎ. జె. మోస్టే, ఆచార్య వినోబాభావేను కలసేందుకై నిన్న నబగ్రామ్‌కు పయనమైవెళ్ళారు. నబగ్రామ్ ముర్షీదాబాద్ జిల్లాలో ఉన్నది.

పశ్చిమ శాంతివాది జెర్నిస్టల్ కూడా ఆయన వెంట ఉన్నారు.

(6 కాలం తరువాయి)

మనకు శరణ్యం.

* * *

అమ్మయ్యనాకలా అమెరికన్ పత్రికా విలేకరి మనల్ని వ్యంగ్యంగాఎత్తిపొడుస్తూ పేదరికంతో తీసుకుంటున్న భారతదేశంగు పబంగారపు బరువుతో మూలుగుతున్నదీ అనిబ్రాశాడు. స్థూలమైనఅంచనాప్రకారం. దేశంలో నాలుగువేలకోట్ల రూపాయిల ఖరీదు చేసే బంగారం ఉన్నదని వినికిడి. అంతర్జాతీయ ధర ప్రకారం అయితే అది రెండున్నర కోట్ల రూపాయిల కిమ్మతు మాత్రమే ఉంటుంది. శాస్త్రీయమైన గణాంక వివరాలు సేకరించడం చాలా పాపు అసంభవం. ఏమైనా భారీ యెత్తు గుప్త బంగారపు నిలువలు ధనికవర్గాల అంతఃపురంలో ఎండ కన్నెరుగకండా పడి ఉన్నదనేది మొరార్జీ దేశాయ్‌గారికి తెలుసు మనలోటి పామరులకూ తెలుసు. చిక్కల్లా దాన్ని వెలికి తీయడంలోనే ఉంది పల్లెటూరి రైతు చెవిపోగులూ, పేద గృహిణి గాజులూ వంటివి ఎంత సేకరించినా పట్టాం గడవదు ధనిక వర్గాలు త్యాగంచెయ్యాలి. వాళ్ళచేత త్యాగం చేయించే శక్తిగాని, అభిలాషగాని, ఏలనో ప్రభుత్వానికి లోపించింది బంగారపు విక్రయాన్ని నిషేధించినా సమస్య తీరదు. బ్లాక్ మార్కెటులోకి మరొక వస్తువు చేరిపోతుంది అంతే. ఇంకెవరు, మాజీ సంస్థానాధీశ్వరులకు ఏటేటా చెల్లించే నాలుగువందల కోట్లభరణంలో ధైర్యం చేసి కోత పెట్టలేక పోతున్నారు మొరార్జీగారు. నిశ్శబ్దంగా, నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వంచర్యలుతీసుకోవటమేకాంచన వేకరణకు ఏకైక మార్గం—(గోరా

లోహరిబండ, కొండగపాలెంలో అగ్నిప్రమాదం

ఇరువురు బాలికలూ. 2 వందల గృహాలు దగ్ధం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 27

శ్రీకాకుళం జిల్లాలోని లోహరిబండ గ్రామంలో సోమవారంరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 200 ఇండ్లు దగ్ధమైనాయనీ, ఒక ఆరేండ్ల బాలిక మరణించిందని ఇక్కడి పోలీసు కార్యాలయానికి సమాచారమందింది.

మంగళవారం మధ్యాహ్నంపూట కొండగపాలెంలోకూడాఅగ్నిప్రమాదం సంభవించి ఒక ఆరేండ్ల బాలిక మరణించిందనీ, 50గుడిసెలు స్వాహా అయినాయనీ తెలిసింది.

ఇండియాపై చైనా దురాక్రమణే నేటి ప్రధాన సమస్య

దీర్ఘకాలికసహాయానికి పథకాన్నిరూపొందించినట్టు ఎవెరెల్ హారిమన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు. 27 (ఎ. పి.)

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వాన్ని చేపట్టడానికి చైనా రష్యాతో బహిరంగంగా పోటీపడుతున్నదని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి ఎవెరెల్ హారిమన్ ఇక్కడఅన్నారు.

అధ్యక్షుడు కెన్నెడీకి దూరప్రాచ్య వ్యవహారాల ప్రధాన సలహాదారుగాఉన్న హారిమన్ ఒకఇంటర్వ్యూలో కమ్యూనిస్టు దేశాలమధ్య అభాతం ఇంకా పెరిగిపోగలదని ప్రాక్పశ్చిమాలమధ్య ఏదైనా యుద్ధం సంభవించి వారు పరస్పరం ఏకంకావలసిన నిర్బంధపరిస్థితులు ఏర్పడితేతప్ప కమ్యూనిస్టు అగ్రరాజ్యాల మధ్య విభేదాలు పెరుగగలవనే తాము భావిస్తున్నట్టు తెలిపారు.

తమ నాయకత్వాన్ని అంగీకరించిన వారే నిజమైన కమ్యూనిస్టులని మాస్కో అభిప్రాయం. చైనాఎప్పుడూ మాస్కో నాయకత్వాన్ని అంగీకరించలేదని ఇక ఇప్పుడు నాయకత్వానికి కాదే బహిరంగంగా పోటీ పడుతున్నదని, ఈ ఉభయులలో ఎవరు గెలుస్తారో ఎవరైనా ఊహించ వచ్చునని హారిమన్ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

చైనా దుష్కృత్యం ఎక్కువ ప్రమాదకరం

"ఈ రెండు కమ్యూనిస్టు శక్తులూ మనం విశ్వసించే ప్రతిదాన్ని నాశనం చేసి మొత్తం ప్రపంచాన్ని కమ్యూనిజంకింది తీసుకు రావాలని కోరుతున్నవే అయినప్పటికీ చైనా అవలంభిస్తున్నదుష్కృత్యం ఎక్కువప్రమాదకరమైనది కాలక్రమేణా స్వతంత్రదేశాలకు చైనా నుండేముప్పు ప్రమాదం వాటిల్లేఅవకాశముంది. అణ్వస్త్రయుద్ధంవల్ల రష్యావలె తాము నష్టపోయేదేమీ లేదు కాబట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భారతదేశం పైన చైనా దురాక్రమణే మన మెదుర్కొంటున్న సమస్యలలోకల్లా ప్రధానసమస్య.

ఇండియాకు సహాయం

భారతదేశానికి సైనిక సహాయం చేయడానికి దీర్ఘకాలిక పథకంగురించిన పాపులో కెన్నెడీ-మాక్మిలన్ ఏకాభిప్రాయానికి వచ్చారు.

అమెరికా బ్రిటన్లు భారతదేశానికి దీర్ఘకాలికపథకానుసారంసహాయంచేయడానికి ఉభయులూ అంగీకరించారు. ఉభయులూ భారతదేశానికి అవసరమైనవని అంగీకరించిన వస్తుసామగ్రిని సరఫరాచేయడానికి ఉభయ దేశాలు బాధ్యతలను స్వీకరిస్తున్నాయి. బ్రిటన్ కాక ఆస్ట్రేలియా,కెనడాదేశాలు కూడా కొన్ని రవాణా విమానాలను సరఫరా చేశాయి.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

కాశ్మీర్ సమస్యా పరిష్కారం వేరు విషయం. ఈ దిశలో అభివృద్ధి సాధించవచ్చునని మాత్రమే మేం అభిప్రాయపడుతున్నాం. పరిస్థితి తెలిసినవాళ్లెవరైనా చర్చలకోసం దీర్ఘకాలం కావాలన్న విషయాన్ని అంగీకరిస్తారు. సముచితమైన పరిష్కారం ఉభయ దేశాల ప్రజలకు ఆమోదయోగ్యం కాగల విధంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించాలి

సర్దుబాటు పరిష్కారం ఉభయదేశాల ప్రజలకు అసంతృప్తికరంగా ఉంటున్నదని ఒకానొక నిజాయితీ ప్రకటించినప్పుడు అయనచాలా తెలివైన అభిప్రాయమే వేస్తోంది: చాలా వరకూ నెగ్గుతున్నది. యుద్ధరంగంలోనూ డిప్లమాటిక్ రంగంలోనూ. యింతవరకూ చైనా నియంత లదే పైచెయ్యిగా ఉంది. చేతులుకాలిన తరవాత ఆకులు పట్టుకోవడమే యింతవరకూ మన డిప్లమాటిక్ విధానంగా ఉంది. ఇకచైనా పెకింగ్ దుష్టబుద్ధుల ఆట కట్టించడానికి మన కేంద్ర పాలకవర్గం తీవ్రంగా ఆలోచించి గట్టి చర్యలు తీసుకోవాలి.

అని హారిమన్ అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

చైనా దుష్కృత్యం ఎక్కువ ప్రమాదకరం

"ఈ రెండు కమ్యూనిస్టు శక్తులూ మనం విశ్వసించే ప్రతిదాన్ని నాశనం చేసి మొత్తం ప్రపంచాన్ని కమ్యూనిజంకింది తీసుకు రావాలని కోరుతున్నవే అయినప్పటికీ చైనా అవలంభిస్తున్నదుష్కృత్యం ఎక్కువప్రమాదకరమైనది కాలక్రమేణా స్వతంత్రదేశాలకు చైనా నుండేముప్పు ప్రమాదం వాటిల్లేఅవకాశముంది. అణ్వస్త్రయుద్ధంవల్ల రష్యావలె తాము నష్టపోయేదేమీ లేదు కాబట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. భారతదేశం పైన చైనా దురాక్రమణే మన మెదుర్కొంటున్న సమస్యలలోకల్లా ప్రధానసమస్య.

ఇండియాకు సహాయం

భారతదేశానికి సైనిక సహాయం చేయడానికి దీర్ఘకాలిక పథకంగురించిన పాపులో కెన్నెడీ-మాక్మిలన్ ఏకాభిప్రాయానికి వచ్చారు.

అమెరికా బ్రిటన్లు భారతదేశానికి దీర్ఘకాలికపథకానుసారంసహాయంచేయడానికి ఉభయులూ అంగీకరించారు. ఉభయులూ భారతదేశానికి అవసరమైనవని అంగీకరించిన వస్తుసామగ్రిని సరఫరాచేయడానికి ఉభయ దేశాలు బాధ్యతలను స్వీకరిస్తున్నాయి. బ్రిటన్ కాక ఆస్ట్రేలియా,కెనడాదేశాలు కూడా కొన్ని రవాణా విమానాలను సరఫరా చేశాయి.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

కాశ్మీర్ సమస్యా పరిష్కారం వేరు విషయం. ఈ దిశలో అభివృద్ధి సాధించవచ్చునని మాత్రమే మేం అ

పెకింగ్‌లోనే చైనా నాయకులకు 'చెంపపెట్టు'

చౌఎన్-లై ప్రభృతుల సమక్షంలో రష్యా విధానాలకు మంగోలియా ప్రధాని ప్రశంస

పెకింగ్, డిసెంబరు 27 (రాయిటర్)

అంతర్జాతీయ కమ్యూనిస్టు వర్గాలలో చైనా నాయకత్వం, పలుకుబడి ఎతంగా నన్నగిల్లిందో ఇటీవల పెకింగ్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో చైనీస్ అగ్ర నాయకుల సమక్షంలోనే ఔటర్ మంగోలియా ప్రధాని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అయిన యస్టూఘున్ట్సడన్ బాల్ ప్రసంగ పరంలో వ్యక్తమౌతున్నది.

చైనాకు, మంగోలియాకు మధ్యగల 2500 మైళ్ళ సరిహద్దు నిర్ణయం ఒడంబడికపై సంతకాలు చేసే నిమిత్తం యస్టూఘున్ గత గురువారంనాడు ఇక్కడకు వచ్చారు. చైనా అధ్యక్షుడు లిషావ్ చీ సమక్షంలో ప్రధాని చౌఎన్-లై యస్టూఘున్ సంతకాలు చేసారు. అంతకు మినహా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ అంతర్గత సంబంధాల విషయంలో వారు ఉభయులు ఏకీభావం కుదిరిన సూచన ఏమీలేదు.

నేడు పెకింగ్‌లో తన గౌరవార్థం ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ యనూజమిన్, క్యూబా విషయంలో రష్యా గైకొన్న నిర్ణయాలను బాహాటం ప్రశంసించారు. తమ ప్రభుత్వం పెక్కు అంతర్జాతీయ సమస్యలలో రష్యాను సమర్పిస్తున్నట్టు ప్రకటించాడు

రష్యా నాయకత్వాన కమ్యూనిస్టు కూటమిరాజ్యాలతో (చైనా మినహా) ఏర్పడిన వాణిజ్య సమాఖ్యలు తాము సభ్యత్వం పొందినట్టు కూడా మంగోలియా ప్రధాని ప్రకటించారు.

క్యూబా విషయంలో రష్యా విధానాల ప్రపంచ సోషలిస్టు వర్గం శాంతియుత సహజీవన విధానాలవిషయంలో ఆయన పేర్కొన్నారు.

చైనీస్ ప్రజలు బహిరంగసభలో ఒక ప్రముఖుడు రష్యను ప్రత్యేకించి క్యూబా సమస్యపై ప్రస్తుతించడం వినటానికిదే ప్రథమ వ్యాయం.

ఇండియా చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి, "ఇది అత్యంత అవాంఛనీయమైన వ రి ణా మా ల కు ఉభయదేశాల సంబంధాలు పూర్తిగా విషమస్థాయికి చేరుకోవడానికి దారితీసిందనీ దీని శాంతియుత మార్గాల ద్వారానూ శ్రమే అంటే, సంప్రదింపుల ద్వారానూ శ్రమే సరిష్కరించుకోవాలి అని ఆయన పెకింగ్ నాయకులకు హితవుచెప్పారు.

ఈ ప్రసంగాన్ని నిశ్శబ్దులై వేదికపైననే ఆసీన చైనా ప్రధాని చౌఎన్-లై ప్రభృతులు ఆలకించారు. 15 వేలమందిగల ఆవ ప్రాంగణంలో గుసగుసలు చెలరేగినవి.

జాతీయ అత్యవసర చర్యలు

దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 26

కన్యాకుమారిలో ఈ నెల 30 వ తేదీన జరుగనున్న దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో ప్రస్తుత అత్యవసర పరిస్థితికి సంబంధించిన చర్యలను గురించి చర్చిస్తారు. అల్ప సంఖ్యాక భాషావర్గాలకు రక్షణల అమలు, జాతీయ మళూచి నివారణ కార్యక్రమం, అంగబల అభివృద్ధి, విద్యుచ్ఛక్తి అభివృద్ధి పంపుసి ఫారు లు కూడా చర్చనీయాంశాలలో కలవు. దక్షిణ మండలానికి ఉమ్మడి పోలీసు రిజర్వు దళం స్థాపన విషయంలో పోలీసు ఇన్స్‌పెక్టరు జనరళ్ళ సంఘం నివేదికను కూడా చర్చిస్తారు. మండలి అధ్యక్షుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు ముఖ్యమంత్రులూ ఈ సమావేశానికి హాజరు కాగలరు.

ట్రంక్ కాల్ బిల్లులద్వారా ఫోనోగ్రామ్ ఛార్జీల వసూలు

హైదరాబాదు, డిసెంబరు 27

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో టెలిఫోను చందాదారులు పంపే ఫోనోగ్రాముల కాలాలకు ఛార్జీలు 1968 జనవరి 1 వ తేదీ మంగళవారంనుంచి ట్రంక్ కాల్ బిల్లులద్వారా వసూలు చేయబడతాయని హైదరాబాదులో టెలిఫోనుల జిల్లా మేనేజరు కార్యాలయం (టి.ఆర్.డాంచి) ప్రకటించింది. ఫోనోగ్రాము ఛార్జీలు కట్టేందుకుగాను యిక పైన టెలిఫోను చందాదారులు తరుచుగా తంతి, తపాలా కార్యాలయానికి వెళ్లనవసరం లేదు, తంతి కార్యాలయం పంపే ఫోనోగ్రాము ప్రతులలో ఆ ఛార్జీలు టెలిఫోను బిల్లులద్వారా వసూలు చేయబడతాయని ఆ తేదీనుంచి పేర్కొనబడుతుంది.

1962 డిసెంబరు 31 వ తేదీన లేదా అంతకుముందు తాము పంపిన ఫోనోగ్రాముల కాలాలకు ఛార్జీలను అలస్యం లేకుండా తంతి, తపాలా కార్యాలయానికి చెల్లించాలని టెలిఫోను చందాదార్లను కోరడమవుతున్నది.

చైనీయులకు అధిక జననష్టం

ఆస్పత్రులు క్షతగాత్రులతో క్రిక్కిరిసి ఉన్నట్టు వార్తలు

తేజ్‌పూర్, డిసెంబర్ 27

భారత చైనా సరిహద్దు వివాదంలో మరణించిన అనేకమంది చైనీయులు, లోహిత్ డివిజన్‌కు తూర్పున వున్న రిమాలోని చైనా సైనికఆసుపత్రినిండా వున్నట్లు నేడిక్కడికి వార్తలుఅందాయి వాలాంగ్ వద్ద జరిగిన సమరంలో చైనా వారి జననష్టం సంఖ్యా వివరాలు నిక్కచ్చిగా అందనప్పటికీ, చాలామంది మరణించి ఉంటారని తెలుస్తున్నది. రిమాలోనికి క్షతగాత్రులైన చైనా సైనికుల ప్రవాహం విపరీతంగా ఉందని తాజా వార్తలు తెలుపుతున్నాయి.

సరిహద్దు ప్రాంతాలలో జరిగిన పోరాటాలలో చనిపోయిన తమతోటి సైనికుల మృత శరీరాలను తీసుక పోవటంలో, క్షతగాత్రుల వద్దనుండి ఆయుధాలను సేకరించటంలో చైనీయులు ఎక్కువశ్రద్ధ చూపారు.

'మా రాయబారం విజయవంతమవుతుంది'

సింహళప్రధాని విశ్వాసం

కౌలాలంపూర్, డిసెంబర్ 27

సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నేడు ఇక్కడ మాట్లాడుతూ సరిహద్దు వివాదపరిష్కారానికై పెకింగ్ ఢిల్లీలలో తాను జరపనున్న శాంతిరాయబారం విజయవంతం కాగలదని విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

"ప్రపంచ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సదుద్దేశంతో మేము ఇందుకు ఉద్యోగించాము. అందుకని మా యత్నం తప్పకుండా ఫలమౌతుందని నేను ఆశిస్తున్నాను," అని సింహళ ప్రధాని అన్నారు.

ఇక్కడ, ఒక బౌద్ధదేవాలయంలో ఎక్కువమంది సింహళీయులుఉన్న ఒక సభలో మాట్లాడుతూ ఆమె పై విధంగా అన్నారు.

బ్రిటన్ కుచాకెట్లసరఫరా పట్లు అమెరికా కాంగ్రెస్ సంఘం విముఖత

లండన్, డిసెంబరు 21 (పి.టి.ఐ.)

పోలారిస్ జలాంతర్గాములనూ, రాకెట్లనూ బ్రిటన్ కు సరఫరా చేసే విషయంపై అమెరికా, బ్రిటన్ లు కుదుర్చుకున్న ఒప్పందాలకు వ్యతిరేకంగా అమెరికా కాంగ్రెస్ సంయుక్త అణుశక్తి సంఘం సమర్పించిన నివేదికవల్ల ఆ ఒప్పందానికి ఏ విధంగానూ భంగం కలగదని బ్రిటిష్ రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ అన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 27

బెంగుళూరులోని హిందూస్తాన్ విమాన కంపెనీ అధ్యక్షులు శ్రీ ఎస్, జయ శంకర్ రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్యకు జాతీయ రక్షణనిధి నిమిత్తం రూ. 1,50,000 ల చెక్కును సమర్పించారు.



ఈ నెల 28వ తేదీన ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ రజతోత్సవ సమావేశానికి కేంద్ర మంత్రి హుమాయున్ కబీర్ ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం.

విద్యుచ్ఛక్తిసరఫరాపైకంట్రోలు పరిమితుల విధింపు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, డిసెంబరు 27

1956 వ. సం. పు. ఆంధ్రప్రదేశ్ అత్యవసర వస్తువుల కంట్రోలు, రేషనింగ్ (శాశ్వతాధికారులు) (సవరించబడిన) చట్టం 3 వ. సెక్షను సంక్రమింపజేస్తున్న అధికారులను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగువ ఉత్తర్వు జారీచేసింది.

1. రాష్ట్రమంతటా వీధి దీపాలలో ప్రతి రెండవబల్బును తీసివేయడం ద్వారా వీధిదీపాలపై విద్యుచ్ఛక్తి వినియోగాన్ని 50 శాతంకు తగ్గిస్తారు. వెన్నెల రాత్రులలో వీధి దీపాలను వెలిగించరు.

2. విద్యుచ్ఛక్తి వాడకం అధికంగా జరిగే వేళల్లో రాష్ట్రమంతటా విద్యుదర్శనలు. ప్రకటనల నిమిత్తం వెలువల విద్యుద్దీపాలను వెలిగించడం. నివారించదగిన ఇతర బాహ్యాలంకరణలకు విద్యుచ్ఛక్తి వాడడం నిషేధించబడింది.

3. రాష్ట్రం మొత్తంలో విద్యుద్దీపాలంకరణలకు శాశ్వతాలిక సరఫరాలను అపుచేయడం జరిగింది.

4. తెలంగాణా ప్రాంతంలోని సినిమాథియేటర్లకు సా. 5.30గంటలు రా. 7.30 గంటల మధ్య విద్యుచ్ఛక్తి సరఫరా నిషేధించబడింది.

5. తెలంగాణా ప్రాంతంలో గృహ అవసరాలు, వాణిజ్య, పరిశ్రమల అవసరాలకు కొత్తగా కనెక్షనులనుఇవ్వడం తక్షణం అపుచేయబడింది.

6. తెలంగాణా ప్రాంతంలో తిరిగి ఉత్తర్వులు జారీ అయ్యే వరకూ విద్యుచ్ఛక్తి సరఫరాకు శాశ్వతాలిక కనెక్షనులు ఇవ్వబడవు.

7. పైనతెల్పిన 2,4 క్లాజులనుఉల్లంఘించేవారికి ఇందుకు శిక్షగా నోటీసు లేకుండా విద్యుచ్ఛక్తి సర్వీసును ఉపసంహరించడం జరుగుతుంది.

తక్షణం అమలులోకివచ్చే 5 వ క్లాజు మినహా 1968 జనవరి 1 వ తేదీ నుండి యీ ఉత్తరువును అమలుచేయం జరుగుతుంది.

శ్రీమతి సిరిమావో కౌలాలంపూర్ చేరిక

కౌలాలంపూర్, డిసెంబర్ 27 (ఎ.ఎఫ్.పి)

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేటి మధ్యాహ్నం కౌలాలంపూర్ అరుదెంచారు. వారు పెకింగ్ వెళ్తున్నారు.

రేపు ఉదయం సింహళ ప్రధాని చైనా రాజధానికి బయలుదేరుతారు. ఇటీవల కొలంబోలో అరు తటస్థ రాజ్యాలు సమావేశమై గైకొన్న ప్రతిపాదనలను చైనా ప్రధాని చౌఎన్-లైకి శ్రీమతి బండారునాయకే అందజేస్తారు.

ఇక్కడ విమానాశ్రయంలో సింహళ ప్రధాని పత్రికా విలేఖరులను కలుసుకోలేదు.

రేపు ఉదయం శ్రీమతి బండారునాయకే బాంగ్‌కాక్‌కు వెళ్తారు. సోమవారం నాటికి పెకింగ్ చేరుకుంటారు.

సింహళ ప్రధాని వెంట వారి పార్లమెంటరీ కార్యదర్శి ఫెలిక్స్ బండారునాయకే వున్నారు.

ఇక్కడ విమానాశ్రయంలో భారతీయ మలయా ప్రధాని తుంకూ అబ్దుల్ రహమాన్, మంత్రులు, దౌత్యాధికారులు స్వాగతమిచ్చారు.

విమానాశ్రయం నుండి మలయా ప్రధాని అధికార గృహానికి వెళ్ళి ఆయనతో టీ సేవించారు. మలయా ప్రధాని నేటి రాత్రి వారి గౌరవార్థం విందు ఇస్తారు.

మలయా ప్రధానితో జరిగే చర్చలలో ఇంతవరకు రహస్యంగా వుంచబడిన ఆరు తటస్థ రాజ్యాల శాంతి ప్రణాళికను, తుంకుకు శ్రీమతి సిరిమావో టూకీగా వివరించనున్నట్లు భావిస్తున్నారు.

రాష్ట్రంలో లోహపు బాడ్జీల జారీ

హైదరాబాద్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రు. 1 లు 10 రూపాయలు, 25 రూపాయల డినామినేషన్ గల లోహపు బాడ్జీలను జారీ చేయటానికి ఆంధ్రప్రదేశ్ రక్షణ సంఘం నిర్ణయించినమంది మొదటిరకం వ్యక్తులకు, రెండవ రకం బార్లకు, మూడవ రకం దుస్సులకు, లారీలకు ఇస్తారు. తద్వారా జాతీయ రక్షణ నిధికి విరివిగా డబ్బు పోగుచేయటమే దీని ఉద్దేశ్యం. అన్ని బాడ్జీలపై వా "వి" అనే ఇంగ్లీషు అక్షరంఉంటుంది. వి "విజయానికి" సూచకం. వ్యక్తులకు ఇచ్చే బాడ్జీలపై ప్రధాని నెహ్రూ బొమ్మ వుంటుంది.

మంగోలియాపట్ల జపాన్ ఔదార్యం

టోక్యో, డిసెంబరు 27 (ఎ.పి.)

చైనా, మంగోలియాల సరిహద్దు ఒప్పందంపై నిన్న పెకింగ్‌లో సంతకాలు చేయడంలో మంగోలియా పట్ల కమ్యూనిస్టు చైనా ఔదర్యం ప్రదర్శించి ఉండవచ్చని జపాన్ పత్రిక ఒకటి నేడు పేర్కొన్నది.

సరిహద్దు విషయంలో సంప్రదింపులు ప్రారంభించమని ఇండియాకు విజ్ఞప్తి సూచకంగా కూడా కమ్యూనిస్ట్ చైనా ఔదార్యాన్ని ప్రదర్శించి ఉండవచ్చునని ఈ పత్రిక పేర్కొన్నది. అంతేకాక మాస్కో, పెకింగ్ మధ్యగల సైద్ధాంతిక వివాదాన్ని సడలించే ఉద్దేశ్యంలో కూడా చైనా ఔదార్యాన్ని ప్రకర్శించి ఉండవచ్చని ఈ పత్రిక పేర్కొన్నది.

చైనా, మంగోలియాల సరిహద్దు ఒప్పందాన్ని శ్లాఘిస్తూ "పీపుల్స్ డైలీ" నేడు సంపాదకీయం వ్రాసింది.

లోగడ ఎన్నడూ సరిహద్దు నిర్ణయం జరగనప్పటికీ, ఉభయ దేశాలవారు సంతృప్తి కరంగా ఒప్పందం కుదుర్చుకొన్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన తరువాత, మంగోలియా ప్రతినిధి సభ్యుడన్ బల్ ప్రసంగిస్తూ, ఫార్మోజా విషయంలో కమ్యూనిస్ట్ చైనాను సమర్థించారు. క్యూబా వ్యవహారంలో రష్యా చర్యనుకూడా ఆయన సమర్థించారు.

భారత, చైనా సరిహద్దు వివాదంలో పెకింగ్ యుద్ధ విరమణ ప్రతిపాదనలను, సేనల ఉపసంహరణనూ ఆయన శ్లాఘించారు. ఈవివాదం శాంతియుతంగా పరిష్కరించుకోవలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ రక్షణ నిధికి దాదాపు రూ. 25 కోట్లు వసూలు

న్యూఢిల్లీ, డిసెంబరు 27

న్యూఢిల్లీలోని జాతీయ రక్షణనిధి కేంద్ర భాతాకు ఈ నాటి సాయంకాలం వరకు అందినవిరాళాల మొత్తం రూ. 24 55 కోట్లు.

దీనికి తోడు 71,855 తులాలతో సమానమైన 8,37 835 గ్రాముల బంగారం, బంగారపు ఆభరణాలు అందినట్లు సమాచారం వచ్చింది.

దేశవ్యాప్తంగా యన్.సి.సి. శిక్షణకు సమగ్ర కార్యక్రమం

కలకత్తా, డిసెంబర్ 27

దేశ వ్యాప్తంగా యన్.సి.సి. శిక్షణ ప్రవేశపెట్టడానికి ఒక సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించినట్టు యన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్, జనరల్ దేవేంద్రసింగ్ నేడు, ఇక్కడ తెలియచేశారు.

కాలేజీ విద్యార్థులు నిర్బంధంగా యన్. సి. సి. శిక్షణ పొంది తీరాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని కూడా ఆయన అన్నారు. కలకత్తాలోని కాలేజీ ప్రిన్సిపాలీలను కలుసుకొని మాట్లాడుతూ ఆయన పై విషయాన్ని తెలిపారు.

నెహ్రూ సామ్రాజ్య వాదుల 'బంటు'ట

భారతభేదీలకు చైనాదుర్బోధలు

తేజ్‌పూర్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

చైనావారి నిర్బంధంలోవున్న భారత యుద్ధ ఖైదీలపై ఆదేపనిగా దుష్ప్రచారోద్యమాన్ని రుద్దినట్లు నేడిక్కడికి తెలియవచ్చింది.

ఋతగాత్రులను వ్యాధిగ్రస్థులను బలవంతంగా కూర్చుండబెట్టి రోజుకు పలుసార్లు ఉపన్యాసాలను ఇచ్చి, వారిని తికమక పెట్టారు. వాటిలో కొన్ని: శ్రీ నెహ్రూ అమెరికన్లతో చేయిచేయి కలిపిన "సామ్రాజ్యవాది బంటు" అనీ, ఇండియాను అమెరికా పెడమార్గాలు పట్టిస్తున్నదనీ, చైనా ప్రజలు భారత ప్రజల స్నేహితులనీ, ఖైదీలందర్నీ విడుదల చేయటానికి చైనా నిర్ణయించుకుందనీ, వీరి ఉపన్యాసాల ధోరణి.

ప్రొద్దున మధ్యాహ్నం, రాత్రిళ్ళు ఈ ఉపన్యాసాలను ఖైదీలకు బలవంతంగా వినిపించేరనే, వార్తలు తెలుపుతున్నాయి.

రుమేనియా కమ్యూనిసు నాయకులతో శ్రీ డాంగే చర్చలు

బెల్గ్రేడ్, డిసెంబర్ 27 (రాయిటర్)

రుమేనియా కమ్యూనిస్టు పార్టీ పాలిటీ బ్యూరో సభ్యులైన నికోలే, స్టోయికాలతో భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ. డాంగె సంభాషణలు జరిపినట్టు టాన్యుగ్ వార్తాసంస్థ బుఖారెస్ట్ నుంచి తెలుపుతున్నది.

సరిహద్దువివాదంలోచైనాముందిస్తూ భారత ప్రభుత్వ విధానాన్ని ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు నచ్చజెప్పే నిమిత్తం శ్రీ డాంగే ప్రస్తుతం యూరప్ పర్యటన జరుపుతున్నారు.

విస్మయానికి కారణంలేదట

చైనా పాక్ సరిహద్దు ఒప్పందంపై శ్రీ దెహ్లవీ వ్యాఖ్య

రావల్పిండి, డిసెంబర్ 27

కాశ్మీర్‌పై ఇండియా, పాకిస్తాన్ చర్చలు రావల్పిండిలో ప్రారంభం కానున్న వనగా, పాక్ చైనాల సరిహద్దు ఒప్పందంపై ప్రకటన వెలువరించడం ఆశ్చర్యపడవలసినవిషయమేమీ కాదనీ, యిందులో అసాధారణత్వమేమీ లేదనీ, పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ యస్. కె. దెహ్లవీ నేడు, ఇక్కడ, ఒక పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

రావల్పిండి చర్చలలో పాల్గొనే నిమిత్తం ఇక్కడికి వచ్చిన భారత ప్రతినిధి వర్గం ఈ ప్రకటనపై ఆశ్చర్యం వెలిబుచ్చడం తనకు విస్మయం కలగచేస్తున్నదని ఆయన అన్నారు. సరిహద్దు నిర్ణయాన్ని గూర్చి పాకిస్తాన్ చైనాలు కొంతకాలం నుండి సంప్రతింపులు సాగిస్తూ ఉన్నవనీ, అందుచేత ఏ సమయంలోనైనా ఒక ప్రకటన చేయబడవచ్చునని మనం ఆశించవచ్చునని శ్రీ దెహ్లవీ అన్నారు. అయితే, ఇప్పుడు ఇండియా పాకిస్తాన్ చర్చలు ప్రారంభం కావడం, ప్రకటన వెలువడడం ఒకే సమయంలో జరగడం యాదృచ్ఛికమేనని ఆయన అన్నారు.

ఈసరిహద్దు నిర్ణయానికి సంబంధించిన ఒప్పందాన్నిగురించి పెకింగ్‌లోని పాక్ రాయబారి నిన్నరాత్రి 9 గంటలకు ఒక టెలిగ్రాం పంపారనీ, పశ్చిమ పాకిస్థాన్ కాలమానం ప్రకారం రేపు రాత్రుయామువ మూడుగంటలకు ఈ ప్రకటన విడుదల చేయడానికి చైనా ప్రభుత్వం తమ నిర్ణయించామని పాక్ రాయబారి టెలిగ్రాంలో తెలిపారని శ్రీ దెహ్లవీ చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులలో ఈ ప్రకటనను వాయిదా వేయవలసిందిగా కోరే ప్రసక్తి లేదనీ, అదీకాక, వాయిదా చేయమని కోరే అగత్యంకూడా లేదని ఆయన అన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన వివరం పాక్ ప్రభుత్వానికి కొంత కాలంగా తెలుస్తూనే ఉన్నదనీ, అయితే ఈ ప్రకటన విడుదల చేసే సమయాన్ని నిర్ణయించే బాధ్యతమ పెకింగ్‌లోని తమ రాయబారికే వదిలివేశామని ఆయన అన్నారు.

ఎంత కాలం నుండి ఈ విషయం మీకు తెలుసునని ఒకవిలేకరి ప్రశ్నించగా శ్రీ దెహ్లవీ ఆగ్రహ పూరితులై "మీరు నన్ను క్రాస్ పరీక్ష చేస్తున్నారా?" అన్నారు.

ఆయన మరోప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటన విడుదలచేసే సమయం పెకింగ్ లోనే నిర్ణయించబడిందని అన్నారు.

ఈ సమయాన్ని చైనా ప్రభుత్వం నిర్ణయించిందా లేక పాక్ రాయబారి నిర్ణయించారా, అనిప్రశ్నించగా, పాక్ రాయబారే ఈ నిర్ణయం చేసారని ఆయన అన్నారు.

నిన్నరాత్రి ఈ విషయాన్ని భారత ప్రతినిధివర్గానికి ఎందుకు తెలుపలేదని అడగగా, ఇండియా చైనాల ప్రస్తుత సంబంధాలు ఎరిగి ఉండికూడా అలా చేయడం భావ్యమని పాక్ ప్రభుత్వం భావించలేదని ఆయన అన్నారు.

"డెయిలీజాంగ్" పత్రిక ప్రతులపై నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబరు 27

కరాచీనుంచి వెలువడే "డైలీజాంగ్" అన్న ఉర్దూ దిన పత్రిక 1962 నవంబరు 29వ తేదీ సంచికనూ, ఆ తర్వాత తేదీ సంచికలనూ భారత ప్రభుత్వం నిషేధించింది.

ఆ పత్రిక 1962 నవంబరు 29వ సంచికలో భారతదేశ రక్షణకూ, దేశ రక్షణకూ, దేశ సైనిక చర్యల పట్ల వంతంగా నిర్వహించడానికి భంగకరంగా కలిగించే వార్తలు ప్రచురించబడ్డాయనీ ఆ పత్రిక పై సంచికలో ప్రచురితమైన విషయాలు 1962 భారతదేశ రక్షణ నిబంధనలకు భంగకరంగా వున్నాయనీ ఆ సంచిక లేక అందులోని కొన్ని భాగాన్ని లేక అనువాదాల పంపిణీ, అమ్మకాలనూ, ఆ పత్రిక ఆ తర్వాత సంచికల పంపిణీ, అమ్మకాలనూ భారత ప్రభుత్వం నిషేధించినట్టూ, వాటిని ప్రభుత్వం వశపరచుకుంటుందని కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది.

ప్రజలు బాధ్యతలు గుర్తించి పనిచేయాలి

నగర సభలో శ్రీ హుమాయూన్ కబీర్ ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

చైనా దురాక్రమణను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రతిఒక్కరూ తమ కర్తవ్యాన్ని తాము నెరవేర్చాలని కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నేడిక్కడ అన్నారు.

హైదరాబాదులోని వై.యమ్.సి.ఏ. వద్ద ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంస్థవారు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమాచార శాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలను విడనాడకుండానే ఇండియా తన రక్షణ శక్తులను పటిష్టం చేసుకోవాలని శ్రీ కబీర్ అన్నారు.

తన నిర్మాణాత్మక కార్యక్రమాల మండి యుద్ధయత్నాలవైపు ఇండియాను మళ్ళించడమే చైనా దురాక్రమణోద్దేశ్యంలో ఒకటనీ, ఇండియా తన అభివృద్ధి పథకాలకు స్వస్తిచెప్పి, రక్షణ బలాలపై శక్తిని కేంద్రీకరించటమే చైనాకు అమిత సంతోషం కలిగిస్తుందని ఆయన అన్నారు.

దేశంలోని యువకులు, స్త్రీలు ఉత్సాహంతో, కృతనిశ్చయంతో పనిచేయటానికి పరితపిస్తూనూలనీ అయితే ఉద్రేకాలను తోసుకూడదనీ ఆయన ఉద్బోధించారు.

లోపాలను తప్పక చేయటాన్ని ఆయన ప్రస్తావిస్తూ, "అది బుద్ధితక్కువపని" అని మంత్రి చెప్పారు. సూపర్ టుంగ్, కౌఎన్-లై ప్రతిమలను కాల్చటంవల్ల వాళ్ళకేమీ జరగదన్నారు

అంతకు పూర్వం ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కె. యమ్. ఖాన్ మంత్రికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ పి.వి. రామకిష్టారావు కృతజ్ఞతలు తెల్పారు.

రక్షణావసరాలకు కీలక ఖనిజాల అన్వేషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

రక్షణ అవసరాలకు ఉపయుక్తమయ్యే ఖనిజాలను అన్వేషించటంలో భారత భూగర్భ పరిశోధనశాఖ ఎక్కువ శ్రద్ధ వహించవలసిందిగా ప్రభుత్వం కోరినట్లు తెలియచ్చింది.

భారతప్రభుత్వం భూగర్భ పరిశోధనశాఖ అధికారులమధ్య ఇటీవల జరిగిన సమావేశంలో రక్షణయత్నంలో ఈ శాఖ గైకొనవలసిన పాత్రపై చర్చ జరిగింది. కీలక ఖనిజాల అన్వేషణను ఈ శాఖ తీవ్రతరం చేయాలని నిర్ణయించబడింది

గుంటూరుజిల్లాలోని అగ్నిగుండాల, ఖమ్మం జిల్లాలోని ఎల్లందాయలు, మైలారంలలో రాగి డ్రిల్లింగ్ పనిని ప్రారంభించటానికి తగు ప్రణాళికను ఈ భూగర్భ పరిశోధనశాఖ తుదిరూపమిచ్చింది.

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4255
100 కిలోగా 9ములు తూకి
గురువారం 27-12-1962

సన్నబియ్యం కొ:	48-00	55-00
సన్నబియ్యం పా:	69-00	75-00
ముతక బి:	45-00	47-00
అప్పుడు కొ:	46-00	47-00
అప్పుడు పా:	54-00	58-00
19 నెం బి:	46-50	5 -00
గోల్డు	—	
24 నెం బి:	65-00	
ధాన్యం కి. కి.	62-00	
తరుకు బి.	49-00	50-00
"	58-00	59-0
ఫిల్లి కోగాలు	62-00	—
కి. 12 బి:	58-00	—
తెల్ల కొన్నలు	55-00	59-00
పప్పు " పా:	88-00	45-00
పప్పు " కొ:	86-00	45-00
పప్పు "	85-50	87-00
పసుపు	165-00	160-00
తెల్ల కందులు	55-00	57-00
ఎర్ర కందులు	52-00	54-00
పెసలు	45-00	49-75
మినుములు	65-00	71-00
పెసర్లు	50-00	52-00
ఉలవలు	87-00	89-00
తెల్లం	50-00	58-00
మిర్చి	140-00	260-00
చింతపండు	60-00	125-00
ఉల్లిగడ్డ	25-00	32-00
గోస్తనులు	65-00	75-00
పుసుకులు	56-00	63-00
నువ్వులు	90-00	110-00
ఖుర్రాతి పలుకు	65-00	70-00
పెద్ద ఖురాతి	85-00	93-00
ఆముదాలు	55-00	58-00
పత్తి గింజలు	87-00	88-00
మూకి	16-00	
పెద్ద కందిపప్పు	73-00	75-00
చిన్న కందిపప్పు	68-00	70-00
మినుప పప్పు	85-00	90-00
పెసర పప్పు	64-00	67-00
పెసర పప్పు	58-00	60-00
శిశి పెసర పప్పు	72-00	73-00
అంకపప్పు కొ:	48 00	53-00
ధనియాలు	60-00	63-00
ఖురాసాలాయి		

పెద్దపల్లి భూమయ్య, నారాయణ
పెద్ద బంగారం వగల వర్తకులు
పెద్దపల్లి బజార్
ఫోన్. 5260

తేజాపు బంగారం	112-00
కిసాన్ మార్కు బిళ్లలు	112-25
పెండి కిలో	200-00
10 గ్రాములు	2-12
వరకస్	88-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిసెంబరు 27

యునియన్ పెండి రెడి	210-80
వాయిదా	211-30
బంగారం రెడి	109-75
వాయిదా	—
వరకస్	85-00

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్ది	40-12
నిజాం	40-25

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

లాలగూడా - వర్క్షాప్ వార్డ్ పార్ట్ తోసహా 150 పడకలకు సరిపడే స్థలంతో కొత్త ఆసుపత్రి భవన నిర్మాణం

పైన పేర్కొన్న నిర్మాణం మిగతా లోగడ పేర్కొన్న గడువు తేదీ. 27-12-62 నుంచి 11-1-63 వారు మధ్యాహ్నం 1 గంట వరకు వాయిదా వేయడం జరిగింది.

కొరమాండల్ రెడి	42-00

నూనె గింజలు [వాయిదా]

ఆనిశె పెద్ది)	88-50
" చిన్నది	87-00
ఆముదాలు మద్రాసు)	82-75
" పెద్ది	81-75
వేరుసెనగ నూనె	16-60
కొబ్బరి నూనె	29-75
అనిశె "	16-60
ఆముదం (మొదటి రకం)	14-70
" (రెండవ రకం)	14-50
పుదీన	125-00
పాదరసం	2500-00
కర్పూరం	18-00
లవంగాలు	335-00
మిరియాలు	148-00

నిజెర్గూడా ఆయుర్వేద సవాఖానాకు ఇతోధిక ప్రోత్సాహకై అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబరు 27

ప్రజల అవసరాలను పూర్తిగా తట్టు కోవడానికి వీలుగా రాజేంద్రనగర్ వద్ద కంజెర్గూడాలోని ఉచిత ఆయుర్వేద చికిత్సాలయానికి ప్రస్తుతంవున్న సహాయాన్ని పెంచాలని దానిధర్మకర్తలు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రస్తుతం ఈ వైద్యాలయానికి ప్రతి నెలా రు. 60 నగదుమీద రు 20 మందులకుమీద గ్రాంటుగా రూపాయలు మన్నాయి ఈ సంవత్సరానికి నెలకు రు. 100 చొప్పున మునిసిపల్ కార్పొరేషన్ గ్రాంటు ఇచ్చింది.

సీలా పరిసరాల వరకు చైనా సేనల ఉపసంహరణ

బోమ్డిలా డిసెంబరు 26

కామెంగ్ డివిజన్‌లోని 14000 అడుగుల ఎత్తుగల సీలా కనుమ పరిసరాల వరకు చైనా దళాలు నేడు వెనుకకు తగాయి గతవారంలో దరాంగ్ జాంగ్ ప్రాంతాన్ని చైనీయులు ఖాళీచేసారు ఆ ప్రాంతంలో సివిల్ పాలన పూర్తిగా పునః ప్రతిష్ఠి చబడినది వచ్చే రెండు రోజులలోను చైనీయులు జాంగ్ వరకు వెనక్కు తగ్గగలరని తెలుస్తున్నది ఈ నెల 28 వ తేదీన భారత ఖైదీల జట్టును ఒక దానిని ఇక్కడ విడుదల చేస్తామని వారు చెప్పారు

నవచైనా వార్తా సంస్థ వివరణ

హాంకాంగ్ డిసెంబరు26 (యస్.పి.)

సరిహద్దుపోరాటంలో "చైనీస్ సరిహద్దు తుడు రక్షణ దళాలు" మొత్తం 2156 మంది భారతీయ సైన్యాధికార్లను సైనికులను ఖైదీలుగా పట్టుకొన్నట్టుగా తెలిసిందని నవ చైనా వార్తాసంస్థ నేడు పెకింగ్ లో ప్రకటించింది

బోమిలా మెచుఖా వాలాంగ్ దరాంగ్ జాంగ్ లవద్ద ఇండియన్ రెడ్ క్రాస్‌కు అప్పగించిన 608 మంది అస్వస్థులు తతగాత్రులైన భారత యుద్ధ ఖైదీలు గాకనే ఇంకా 2156 మంది చైనా నిర్బంధంలో ఉన్నట్టు ఈ వార్తా సంస్థ వివరించింది

పెకింగ్ లోని భారత రాయబార కార్యాలయానికి చైనావారి దేశాంగశాఖ ఈ విషయాన్ని నేడే తెలియ జేసినట్టు కూడా నవచైనా వార్తా సంస్థ పేర్కొన్నది.

తేజ్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తతగాత్రుడైన భారత సైనికుని ఇంటికి ఇండియన్ రెడ్ క్రాస్ కార్యకర్త ఉత్తరం వ్రాసిపెడుతున్న దృశ్యం

63-64 లో పణాళికా వ్యయం 50 కోట్లు

పథకాలవారీ కేటాయింపుల నిర్ణయానికి జనవరి 15న మంత్రివర్గ సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 27

1963 64 సంవత్సరంలో తృతీయ ప్రణాళికా పథకాలలో రాష్ట్రం పెట్టుబడి 50 కోట్ల రూపాయల మేరకు ఉండగలదని అధికార ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా పథకాల ప్రాధాన్యతలలో మార్పులు జరగగలవని ఆయన అన్నారు

రాష్ట్ర మంత్రివర్గం జనవరి 15వ తేదీనాడు సమావేశమై వివిధ పథకాల కేటాయింపులకు తుది స్వరూపమిస్తుంది. ఇటీవల రాష్ట్రంలో రెండు రోజులు పర్యటించి వెళ్లిన ప్లానింగ్ కమిషన్ సలహాదారు శ్రీ శివరామన్ రాష్ట్ర అధికారులతో జరిపిన చర్చలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు గైకొన బడతాయి.

పిడివాదం కమ్యూనిస్టు ఉద్యమానికి పెద్దప్రమాదం

ప్రవ్దా సంపాదకీయం

మాస్కో, డిసెంబరు 27

"కమ్యూనిజమే మానవజాతి భవిష్యత్తు" అనే శీర్షికతో "ప్రవ్దా" పత్రిక సంపాదకీయం వ్రాసినది.

45 సంవత్సరాలక్రితం సామ్యవాద భూమి జనాభా ప్రపంచ జనాభాలో పదియవ వంతుకు తక్కువగా ఉండేది. ఈనాడు సామ్యవాద ప్రపంచంలో మానవజాతిలో మూడవవంతనిపిస్తుంది. ప్రపంచపారిశ్రామికోత్పత్తిలో దాదాపు 37 శాతం సామ్యవాద వ్యవస్థ క్రిందవుంది. "ప్రపంచ సామ్యవాద వ్యవస్థచరిత్రపరిణామంలో ఒక నిర్ణయాత్మక హంతమవుతూంది. ఆటవిక వ్యాయంలో కూడిన సామ్రాజ్యవాదం యిక ప్రపంచ పరిణామాన్ని నిర్ణయించలేదు. పెట్టుబడిదారీ విధానం బలహీనమవుతూంది. దానిలో సంక్షోభం తీవ్రమవుతూంది." అని వ్రాసింది ప్రవ్దా.

ఈపత్రిక యింకా యిలా వ్రాసింది: ఈనాడు ప్రపంచంలో 90 కమ్యూనిస్టు పార్టీలు, కార్మిక పార్టీలూ వున్నాయి అవి దాదాపు 420 లక్షల ప్రజలను సంఘటిత పరుస్తున్నాయి.

"యుద్ధానికి పనికివచ్చే" ఐస్‌క్రీమ్

మాస్కో, డిసెంబర్ 27

పిల్లలకూ పెద్దలకూ చాలా ఇష్టమైన చాక్లెట్లు, ఐస్ క్రీమ్, తదితర తినుబండారాలను తయారు చేయడానికి ఉపయోగపడే కోకో నిరపాయకరమైన పదార్థమని అమెరికన్ పాఠకులు యింతవరకూ భావిస్తూ వచ్చారు. అయితే యునైటెడ్ స్టేట్స్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు అనే అమెరికన్ పత్రిక యిటీవల యీ భ్రాంతిని ఖండించింది.

చాక్లెట్ "యుద్ధానికి పనికి వచ్చే ముఖ్యమైన ముడిపదార్థ" మయింది చాక్లెట్టుతో ఎలాంటి రహస్య ఆయుధాలు తయారవుతాయో యీ పత్రిక చెప్పలేదు. నిజమే. అయితే యుద్ధ సన్నాహాలకై సోవియట్ దేశం ప్రపంచ మార్కెట్లలో కోకో కొంటున్నదని ఆ పత్రిక భావించింది. సోవియట్ దేశం, బ్రెజిల్ ఘనా దేశాలలో అత్యధికంగా కోకో కొనడం,(ఈ దేశాలలో అమెరికా కంటె ఎక్కువగా కొంటున్నది) దాని "దురాక్రమణ పథకాల"కు సాక్ష్యమని యీ పత్రిక వ్రాసింది.

నాయకత్వంలో మార్పుకోరడం వినాశ హేతువు

శ్రీ మొరార్జీ నిశిత విమర్శ

అహమ్మదాబాద్, డిసెంబరు 26 (పి.టి.ఐ.)

జాతీయ నాయకత్వంలో మార్పు కావాలంటూ మాట్లాడే వారిని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు నిశితంగా విమర్శించారు. అటువంటి ప్రస్తావన దేశానికి ఆత్మహత్యాకరమని, వినాశ హేతువనీ శ్రీ దేశాయ్ అన్నారు.

నేటి విపత్కర పరిస్థితిలో ప్రధాని నెహ్రూ నాయకత్వం లభించటం అదృష్టమనీ, వ్యర్థపు ప్రస్తావనలను విడనాడి దేశరక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికై కృషి చేయవలసిందనీ ఆయన ప్రజలకు ప్రత్యేకించి కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేసారు.

ఆంధ్రప్రదేశ్ వరకు కోలార్ బంగారు గనుల వ్యాప్తి

భూగర్భ తత్వశాస్త్ర పరిశోధనలలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, డిసెంబర్ 27

కోలారు బంగారు గనుల బంగారు ఖనిజపు పొరలు ఆంధ్రప్రదేశ్ వరకు వ్యాపించి యున్నాయేమో అని భారత ఖనిజ సంస్థ ఇటీవల పరిశోధనలు జరుపుతున్నది.

భారత భూగర్భ శాస్త్ర పరిశోధక శాఖవారు సిద్ధం చేసిన భూగర్భ వివరజాత్మక పటాలవల్ల కోలారు బంగారు గనులు చిత్తూరు జిల్లాలోని పలమనేరు తాలూకా వరకు వ్యాపించి ఉన్నాయని తెలుస్తున్నది. ఇక్కడి దాకా ధార్వార్ లోని బంగారు రేణువులతో కూడుకొన్నట్టి భూగర్భ ఖనిజ పర్వత భాగాలు వ్యాపించి యున్నాయని కనుగొన్నారు.

సోవియట్ భద్రతా శాఖల కృషి

మాస్కో, డిసంబరు 27.

"ఇప్పుడు సోవియట్ భద్రతా శాఖల కమ్యూనిస్టు పార్టీ ఆశయానికి కట్టుబడివున్న ప్రజల శక్తిగా వున్నాయి. అవి లెనినిస్టు సూత్రాలకు కట్టుబడి సామ్యవాద న్యాయాన్ననుసరించి పని చేస్తున్నాయి." సోవియట్ భద్రతా సంఘం అధ్యక్షుడు వ్లాదిమిర్ సెమిచాస్నీ ప్రవ్దా పత్రికలో ఒక వ్యాసంలో పై విధంగా వ్రాశారు.

స్టాలిన్ వ్యక్తి ఆరాధనాంతర్వం. భద్రతా కృషికి సంబంధించిన లెనిన్ ఆదేశాల ఉల్లంఘనకు తావిచ్చింది వాటి కార్యకలాపాలపై పార్టీకి కంట్రోలు లేకుండా స్టాలిన్ వ్యక్తిగత పర్యవేక్షణ ఏర్పడి, యీ శాఖల పనిలో నిరంకుశత్వం. అరాచకం ప్రబలాయి, భద్రతా శాఖలకూ ప్రజలకూ సంబంధాలు బలహీనమై ప్రజలకు వాటి మీద నమ్మకం చెదరిపోయింది.

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 20వ మహాసభలో ప్రస్తుత భద్రతా శాఖల పని పూర్తిగా పునర్వ్యవస్థీకరించబడి నూతనదళ ఆరంభమైనది.

భద్రతా శాఖల పనిపై పార్టీ దర్శకత్వం, అజమాయిషీ ఏర్పడ్డాయి.

ఇప్పుడు, ప్రపంచ శాంతి భద్రతలను పటుతరం చేయడమూ యుద్ధాన్ని నిరోధించడమూ ఈ పనులపై అవి తమ కృషి నివేదీకరిస్తున్నాయి

ఇటీవలి సంవత్సరాలలో సోవియట్ భద్రతా శాఖలు, సామ్రాజ్యవాద రాజ్యాల గూఢచార సంస్థలు సోవియట్ దేశానికీ, యితర సామ్యవాద దేశాలకూ వ్యతిరేకంగా జరిపిన కార్యకలాపాలను బట్టబయలు చేశాయి.

సోవియట్ సమాజంలోని రాజకీయ నైతిక ఐక్యత వల్లనూ, ఈ జాతీయ నైతత్వం. అవిశ్రమత వల్లనూ సామ్రాజ్యవాద గూఢచార సంస్థలు చేసిన పనులన్నీ భగ్నమవుతున్నాయని యీ వ్యాపకర్త వ్రాశారు.

వ్యాయామ ప్రదర్శనల ద్వారా రక్షణనిధి సేకరణల ప్రయత్నం

(ఆంధ్రభూమి విలేఖరి)
ఎలూరు, డిసంబరు, 27

కస్తీ తదితర వ్యాయామ ప్రదర్శనలు ఏర్పాటుచేసి దేశరక్షణనిధి ప్రోగు చేయుటకు ఏలూరులో ఒక కమిటీ ఏర్పాటైంది. శ్రీ మోతే సుబ్బారావు అధ్యక్షులు జిల్లా రక్షణ కమిటీ సభ్యులు శ్రీ కమ్ముల సుబ్బయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

వచ్చే సంక్రాంతి రోజులలో ఆంధ్ర దేశంలో అగ్రగణ్యులైన పైలుమాను లను పిలిపించి కస్తీ ప్రదర్శనలు జరుపుటకు నిశ్చయించారు. ఇతర వ్యాయామ ప్రదర్శనలు కూడా జరుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

భూకంపాలకు తట్టుకునే ఇళ్ళు

మాస్కో, డిసంబర్ 27

సోవియట్ దేశంలో ప్రధానంగా పర్వత ప్రాంతాలలో భూకంపాలు వస్తూ వుంటాయి. ఈ ప్రాంతాలలో భూమిలోగల రాతిమీద గృహాలను నిర్మించినట్లయితే అవి భూకంపాలకు బాగా తట్టుకోగలవని సోవియట్ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్మేనియాలోనూ, భూకంపాలు తరచువచ్చే యితర ప్రాంతాలలోనూ యీ విధంగా నిర్మించబడిన ఇళ్లు ఏడు భూకంపాల శక్తిని తట్టుకుని నిలబడ్డాయి. మరింత దృఢంగా అవి నిర్మించబడినట్లయితే తొమ్మిది భూకంపాల తాకిడి తట్టుకోగలవు

సోవియట్ శాస్త్రజ్ఞులు భూకంపాల శక్తిని అంచనాలువేసి. వాటి ఆధారంగా, భూకంపాల ప్రాంతాన్ని చిన్న చిన్న ప్రదేశాలుగా విభజించారు ఇందువల్ల. తీవ్రమైన భూకంపాలువచ్చే ప్రాంతాలలో కూడా సురక్షితంగా వుండే భవనాలనూ, తదితర కట్టడాలనూ నిర్మించవచ్చును.

శుక్రగ్రహంలో సుదీర్ఘమైన రాత్రి, పగల

ఫిలడెల్ఫియా, డిసెంబర్ 27 (ఎ. పి.)

మేఘావృతమైనశుక్రగ్రహంలో రాత్రులు పగళ్లు భూమికన్న దీర్ఘంగా ఉంటాయని అమెరికా ప్రయోగించిన మెరినర్-2 ఉపగ్రహం అందజేసిన సమాచారపు తొలి పరిశీలనమబట్టి తెలుస్తున్నది

డిసెంబర్ 14వ తేదీన మెరినర్ ఉపగ్రహం శుక్రమండలానికి 21,600 మైళదూరానికి వెళ్ళినప్పుడు టేప్ రికార్డు చేసిన సమాచారాన్ని పరిశీలించిన అమెరికన్ శాస్త్రజ్ఞులు నిన్న ఈ విషయం చెప్పారు

శుక్ర గ్రహానికి అయస్కాంత క్షేత్రం అతి స్వల్పంగా నైనా ఉంటాలి లేదా అసలు లేకనైనా పోవాలిఅని ఈ సమాచారం వెల్లడిస్తున్నది.

దీనికి ఒక కారణం పరిభ్రమణ వేగం తక్కువగా ఉండటంకావచ్చు. భూమి తనచుట్టుతాను 24 గంటలకు ఒక ప్రదక్షిణం పూర్తిచేస్తుంది దానితో మనకు 24 గంటల వ్యవధి కలలోజు ఏర్పడుతున్నది. కాని భూమితో ఇంచుమించు సమాన ఆకారంకల శుక్రగ్రహం అందుకు ఎక్కువసమయం తీసుకుంటుంది.

బృహస్పతి గ్రహం (భూమికన్న పదిరెట్లు పెద్దది) మీద ఒక రోజు కాలంలో రెండు ప్రదక్షిణాలు పూర్తి చేస్తుంది. ఇటీవల రేడియో కొలతలను బట్టి బృహస్పతికి భూమికన్న ఎక్కువ శక్తిగల అయస్కాంత క్షేత్రం ఉన్నట్టు తేలినది

భూమికన్నా చాలా మందంగా పరిభ్రమించే చంద్రునికి అయస్కాంత క్షేత్రం భూమి అయస్కాంత క్షేత్రంలో ఒక భాగంలో మూడవ వంతుకన్న తక్కువ శక్తి కలిగి ఉన్నట్టు సోవియట్ పరిశోధనల వల్ల తెలిసినది.

అయస్కాంత క్షేత్రంబలహీనంగా ఉండటాన్నిబట్టి శుక్రగ్రహానికి ధార్మిక కిరణ పరిసార మండలాలు కూడా లేవని తెలుస్తున్నది.

శుక్రవారం 4-1-63 న బహ్మాండమైన విడుదల !
కళలన్నిటిలోకి మహత్తరమైన కళలను గురించి అపూర్వగాథ
ప్రణయ, శృంగార కళలను చిత్రించే కథ
ఈగల్ ఫిలిమ్స్
* "ప్రొఫెసర్" *
[ఈస్ట్‌మన్ కలర్‌లో]

నటీనటులు: షమ్మీకపూర్, కల్పన, ప్రవిన్ చౌధరి, ప్రతిమాదేవి, టున్‌టున్, లలితాపావర్

సంగీతం శంకర్ - జైకిషన్ రాయల్ హైదరాబాద్

దర్శకత్వం లేక్ టాండన్ నటరాజ్ (సికిందరాబాద్ మహబూబ్ కాలేజీకి ఎదురుగా కొత్తగా నిర్మితమైన థియేటర్)

మరియు ప్రకాశ్ - గుల్బర్గా

తదుపరి మార్పు : సాదియా - బారంగాబాద్

—మహేశ్వరీ ఫిక్చర్స్ రిలీజ్—

ఆకాశవాణి

శనివారం
29-12-1962

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 విజయవాడ వలె 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి కిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ (విజయవాడ నుండి కిలే) 7-30 బృందగానం 7-45 భక్తి సంగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి కిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలే) 1-30 రేడియో కళాశాల 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నవరస్ 7-00 తెలుగులో వార్తలు 7-15 ఘజల్ 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-40 విరామ సంగీతం 8-45 చెప్పుకోతగ్గ వార్తలు 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి కిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారం 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

3-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి

43.0 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాదు ఎ వలె 12-10 పాఠాల సావిత్రీదేవి 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన పాఠాల సావిత్రీదేవి 2-30 ప్రసారసమాప్తి.

3-30 హైదరాబాదు ఎ వలె 4-00 ప్రసార సమాప్తి.

50.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి కిలే) 8-00 ఆంగ్లమున వార్తలు 9-15 నాటిక (విజయవాడ నుండి కిలే) 9-30 హైదరాబాదు ఎ వలె 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

337.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 భక్తి రంజని 6-35 ప్రభాత సంగీతం 6-45 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 శిక్షాకళి ఎస్. గోవిందరాజన్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చార్వాం వెంకటస్వామి వాయుడు వయొలిన్ 9-05 ప్రసార సమాప్తి.

మ: 11-30 లాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 గీతమంజరి 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి కిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి కిలే) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి కిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 కామమ్మ వేనిమిటి (నాటిక) 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి కిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.



4వ సంయుక్త వారం



దిల్ షాద్ హైదరాబాద్ — మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6 00, 9.30

రెండవ వారం మార్కండేయ (వరంగల్)

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్—

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal LME, Editor: Gora Sastri.